ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 17-03-2026 పేజీలు : 16

# మద్యం మత్తులో చిన్నారిపై దాడి

నేలకేసి కొట్టడంతో తీవ్ర గాయాలు

పెద్దల గొడవలో బలి అయిన నాలుగేళ్ల బాలిక

స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగింత

2 పేజీలో...

# బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం

## - ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు
## - టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి

ఒంటిమిట్ట, మార్చి 16 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే భక్తులకు సౌకర్యవంతమైన సేవలు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై సోమవారం ఒంటిమిట్ట టీటీడీ అతిథి గృహంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా శ్రీరామనవమి మరియు శ్రీ సీతారాముల కళ్యాణోత్స వాలకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు,ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్కులు, సూచిక బోర్డులు, పారిశుద్ధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వంటి అన్ని విభాగాలు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.

బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా ప్రత్యేక అలంకరణలు టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి

శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలకు తెలుగు సంప్రదాయం



ప్రతిబింబించేలా ప్రత్యేక అలంకరణలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 1న జరిగే శ్రీ సీతారాములకళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ మరియు పుష్పాలంకరణలు చేయాలని సూచించారు.

2 పేజీలో...

## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి ఆలయం లో టిటిడి వారిచే "ఉచిత అన్న ప్రసాద వితరణ కేంద్రం" ప్రారంభం



ఒంటిమిట్ట, మార్చి 16( విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట శ్రీ కోదండ రామ స్వామి ఆలయం లో ఈ నెల 27 నుండి ఏప్రిల్ 5 వరకు శ్రీ రామనవమిబ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యం లో ఆలయ ప్రాంగణం లో సోమవారం "ఉచిత అన్న ప్రసాద వితరణ కేంద్రం" ను ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం ను పంపిణీ చేసిన టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు.జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి,జె ఈ ఓ లు వి.వీర బ్రహ్మం,సి వి ఎస్ ఓ మురళీ కృష్ణ,శాప్ చైర్మన్ రవి నాయుడు,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,

ఉచిత అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం ను ప్రారంభించిన అనంతరం టీటీడీ చైర్మన్,జిల్లా కలెక్టర్, అదనపుఈఓ, జేఈఓ, తదితరులు భక్తులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెడ్గే , టిటిడి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అడవి బాటలో 'ఆరోగ్య' ప్రయాణం

## -గిరిపుత్రుల సైకిల్ సవారీ
## -ఆరోగ్యానికి అదే వారి దారి
## -కలుషితం కాని ప్రయాణం
## -నేటి తరానికి గిరిజనుల సైకిల్ సందేశం!

చర్ల, మార్చి 16 (విజన్ ఆంధ్ర): పట్టణాల్లో మనుషులు పది అడుగులు వేయాలన్నా బైకో, కారో కావాలి. కానీ, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల జీవనశైలి అందుకు పూర్తి భిన్నం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సరిహద్దుల్లోని ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది ఆదివాసీలు సైకిళ్లపై సరిహద్దులు దాటి పనుల కోసం వస్తుంటారు. వారి ఈ ప్రయాణం కేవలం బతుకుదెరువు కోసమే కాదు, అది వారి ఆరోగ్య రహస్యం కూడా!

కాలుష్యం లేని ప్రయాణం చెమట చిందించే శ్రమ నేటి ఆధునిక కాలంలో వాహనాల కాలుష్యంతో పట్టణాల్లో ఊపిరి పీల్చుకోవడమే కష్టమవుతోంది ,కానీ అడవిని నమ్ముకున్న ఈ సంచార జాతులు మాత్రం పర్యావరణానికి ఏమాత్రం హాని చేయని సైకిల్ నే తమ ప్రధాన వాహనంగా ఎంచుకున్నారు.

వారు ఒకరి వెనుక ఒకరు ఒకే వరుసలో క్రమశిక్షణతో ప్రయాణించడం వారి సామాజిక ఐక్యతను చాటుతోంది. కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కడం వల్ల వారికి ప్రత్యేకంగా జిమ్‌లు, వ్యాయామాలు అవసరం లేదు. గుండె ఆరోగ్యం నుండి కండరాల బలం వరకు అన్నీ ఈ ప్రయాణంలోనే లభిస్తున్నాయి.

### -సరిహద్దులు దాటే బతుకు చిత్రం

మారుతున్న కాలానికి అనుగుణంగా అటవి ప్రాంతాలలో రహదారి మార్గాలు ఏర్పడి ఆటవిక జనజీవనం పట్టణాలతో అనుసంధానం చేస్తూ అభివృద్ధికి భాటలు వేస్తుంటే గిరిజన ఆదివాసీలు మాత్రం ఛత్తీస్‌గఢ్ అడవుల్లోని మారుమూల పల్లెల నుండి బయలుదేరి, కొండలు, వాగులు దాటుకుంటూ ఈ ఆదివాసీలు చర్ల ప్రాంతానికి వస్తుంటారు. సైకిల్‌కు ఒక పక్కన సద్ది మూట, మరోపక్క దొరికిన అటవీ ఉత్పత్తులు లేదా నిత్యావసరాలు, ఇవే వారి ప్రపంచం. పట్టణాల్లో యంత్రాల మీద ఆధారపడి మనిషి రోగాల పాలవుతుంటే, ఏజెన్సీలో గిరిజనులు మాత్రం సైకిల్ తొక్కుతూ, ప్రకృతితో మమేకమవుతూ శారీరక, మానసిక ఉల్లాసాన్ని పొందుతున్నారు.

అడవి బిడ్డల ఈ సైకిల్ ప్రయాణం తో ఒక విషయం



స్పష్టమవుతోంది అభివృద్ధి అంటే కేవలం వేగంగా వెళ్లే వాహనాలు మాత్రమే కాదు, ప్రకృతిని కాపాడుకుంటూ ఆరోగ్యాన్ని పదిలపరుచుకోవడమే అసలైన అభివృద్ధి అని వారి ఈ సాదాసీదా ప్రయాణం నేటి తరానికి ఒక గొప్ప పాఠం అని గిరిజన ఆదివాసీల ప్రయాణం ద్వారా తెలుస్తుంది.

# అన్నారం గ్రామంలో సామాజిక భద్రతపై అవగాహన కార్యక్రమం

తుంగతుర్తి మార్చ్16( విజన్ ఆంధ్ర ) : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామంలో సామాజిక భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని తుంగతుర్తి పోలీసులు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు శాంతియుతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామస్థాయిలో ఏర్పడే చిన్న సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే అవి పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దని సూచించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో పోలీసు శాఖ సహకరిస్తుందని, పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారికి శిక్షణ కూడా అందిస్తామని తెలిపారు.సైబర్ మోసాల నుంచి రక్షణకు ప్రజల్లో అవగాహన అవసరమని పేర్కొన్నారు.బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు వంటి పేర్లతో వచ్చే సందేశాలను నమ్మి అపరిచితులకు



డబ్బులు పంపవద్దని సూచించారు. సోషల్ మీడియా లింకులు, అపరిచితుల వీడియో కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తూ, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు పోలీసులతో సహకరించాలని కోరారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు.

యువత చెడు అలవాట్లకు లోనవకుండా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ ప్రయాణికులు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.మహిళల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తుందని, మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, తుంగతుర్తి ఎస్ఐ క్రాంతికుమార్, మద్దిరాల ఎస్ఐ వీరన్న, నూతనకల్ ఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో చిన్నారిపై దాడి

## నేలకేసి కొట్టడంతో తీవ్ర గాయాలు

## పెద్దల గొడవలో బలి అయిన నాలుగేళ్ల బాలిక

## స్థానికులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగింత

జగ్గదిరిగుట్ట, మార్చి 16 (విజన్ ఆంధ్ర): మద్యం మత్తులో ఓ వ్యక్తి నాలుగేళ్ల చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పెద్దల మధ్య జరిగిన గొడవ చిన్నారి ప్రాణాలకు ముప్పు తెచ్చిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం... దేవేందర్ నగర్‌లోని కట్ట మైసమ్మ నగర్ ప్రాంతానికి చెందిన కృష్ణవేణికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె కొంతకాలంగా భర్తకు దూరంగా ఉంటూ పిల్లలతో కలిసి నివసిస్తోంది. ఇదే సమయంలో గాలిపోచమ్మ బస్తీకి చెందిన శివ అనే వ్యక్తి తరచుగా మద్యం మత్తులో కృష్ణవేణి ఇంటికి వచ్చి గొడవలు సృష్టించేవాడని స్థానికులు తెలిపారు. శనివారం సాయంత్రం కూడా శివ మద్యం సేవించి కృష్ణవేణి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. కోపంతో ఊగిపోయిన శివ, కృష్ణవేణి చిన్న కుమార్తె వెన్నల (4)ను ఒక్కసారిగా పైకి ఎత్తి నేలకేసి బలంగా పడేశాడు. దీంతో బాలిక తలకు తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలో పడిపోయింది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి శివను పట్టుకుని దేహశుద్ధి చేసి జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు. గాయపడిన చిన్నారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చిన్నారిపై జరిగిన దాడి స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.

## పశువులలో గాలికుంటు

# వ్యాధి నివారణ టీకాలు

## పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటూ వ్యాధినివారణ టీకాల శిబిరం గ్రామ సర్పంచ్ అల్వాల్ శిరీష రాజశేఖర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. పాల్వాయి పశువైద్య అధికారిని డాక్టర్.ఉష మాట్లాడుతూ , గాలికుంటూ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో,గిట్టల మధ్యలో పుండ్లు కావటం చొంగ కారటం, పశువు మేత తినకపోవటం, జ్వరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి.వ్యాధి లక్షణాలు నోరు మరియు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు, పుండ్లుగా మారి నొప్పి వలన పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి చనిపోతాయి.నోటి నుంచి చొంగ కారుతుంది.పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని,గిట్టలలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవని,అప్పుడప్పుడు మరణాలు కూడా సంభవిచటం జరుగుతుందని.కాబట్టి గాలి కుంటూ వ్యాధి రాకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని 10/03/2026 నుండి 09/04/2026 వరకు టీకాలు వేయడం జరుగుతుందని రైతులకు వివరించారు.గ్రామ సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో భాగంగా 54 గో జాతి పశువులకు, 28 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందని అన్నారు. సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పశు పోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు,రోగాల బారి నుంచి తమ పశువులను రక్షించాలని సూచించారు.ప్రభుత్వం ద్వారా చేపట్టిన ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ నరసింహ, వార్డ్ మెంబర్స్ ,పశు వైద్య సిబ్బంది, మధు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకై బ్యాటరీ టెస్ట్ నిర్వహణ

## - ఎంపికైన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అంతర్జాతీయ క్రీడా వసతుల కల్పన....

కారేపల్లి,మార్చి 17(విజన్ ఆంధ్ర) : మోడల్ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు నిర్వహించిన బ్యాటరీ టెస్ట్ కు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాల్ రావు తెలిపారు.కిన్నెరసాని, కాచనపల్లి స్పోర్ట్స్ స్కూల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశాలకై సోమవారం విద్యార్థులకు బ్యాటరీ టెస్ట్ నిర్వహించారు.ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది.మొత్తం 85 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగాఅందులో 53 మంది బాలురు,32 మంది బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.గోపాల్ రావు మాట్లాడుతూ...క్రీడల పట్ల ఆసక్తి,శారీరక సామర్థ్యం కలిగిన విద్యార్థులను గుర్తించి,వారికి తగిన శిక్షణ అందించడమే ఈ ఎంపిక ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.విద్యార్థుల శారీరక సామర్థ్యం,క్రీడా నైపుణ్యాన్ని నిశితంగా పరిశీలించి,ఎంపికైన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం టి డబ్ల్యు ఎఫ్ఎని ఏవో రాంబాబు,పాఠశాల హెడ్మాస్టర్ బి.ధర్మ,ఏఎస్ఓ శంకర్ రావు,డిప్యూటీ వార్డెన్ గోపి,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో తెలుగు సంప్రదాయం

అలాగే కళ్యాణ వేదిక వద్ద గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రీవారి సేవకులు, పోలీస్ సిబ్బంది,టీటీడీ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.

వేసవి దృష్ట్యా కళ్యాణ వేదిక వద్ద నీటితో పిచికారీ చేయాలని,వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పార్కింగ్ సమస్యలు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

గ్యాలరీల్లో నిర్వహణ పటిష్టంగా ఉండాలని, ప్రతి గ్యాలరీలో అన్నప్రసాదాలు, తాగునీరు, శ్రీవారి సేవకులు మరియు సంబంధిత అధికారిని ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు ప్రణాళికాబద్ధంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మార్చి 26న అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమై, మార్చి 27న ధ్వజారోహణం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని

టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శాఖల వారీగా అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ట భద్రత :

సివిఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు పోలీసుల సమన్వయంతో పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నామని టిటిడి సివిఎస్వో కేవీ మురళీకృష్ణ తెలిపారు. కమాండ్ కంట్రోల్ ద్వారా భక్తులకు సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించేందుకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది, శ్రీవారి సేవకులు ఈ నెంబర్ ద్వారా సేవలు అందించాలని కోరారు.

ఈ సమావేశంలో పలువురు జిల్లా అధికారులు, టీటీడీ సీఈ సత్యనారాయణ, ఎస్.ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, నరసింహామూర్తి, డిప్యూటీ ఈవోలు సెల్వం, శివప్రసాద్, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ జి.ఎల్.ఎన్. శాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



మర్రిగూడ మార్చి 16 విజన్ ఆంధ్ర : పాలమూరు ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ప్రజల కోసం ఎల్లప్పుడూ పోరాడే ఉద్యమ నేత, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా అనంత రాజు గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం ఎల్లప్పుడూ ప్రజలకు దారి చూపుతుందని, ఆయన సేవాభావం రాష్ట్ర ప్రజలకు ఆదర్శమని అన్నారు. ప్రజా సేవలో ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ ట్రేడర్స్ ప్రారంభోత్సవం



అలంపూర్ మార్చి (16 విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రంలో నవీన్ , వంశీల ఆహ్వానం మేరకు చౌరస్తా నందు సోమవారం శ్రీ లక్ష్మి నరసింహ ట్రేడర్స్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం. సురేష్, ఐజ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు న్యాయవాది మాస్టర్ మధుకుమార్ హాజరై యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టరేట్‌లో కేంద్ర సెన్సెస్ ట్రైనింగ్ పాల్గొన్నా మర్పల్లి తహసిల్దార్ పురుషోత్తం



మర్పల్లి మార్చ్ 16 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కేంద్ర సెన్సెస్ ట్రైనింగ్ కార్యక్రమంలో మర్పల్లి తహసిల్దార్ పురుషోత్తం పాల్గొన్నారు. రాబోయే జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణను అధికారులు ఏర్పాటు చేశారు. జనగణన ప్రక్రియ, డేటా సేకరణ విధానం, ప్రజల వివరాలను సరిగ్గా నమోదు చేసే విధానం వంటి అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు జనగణన నిర్వహణలో అనుసరించాల్సిన నియమాలు, విధానాలపై వివరణాత్మకంగా శిక్షణ పొందారు. తహసిల్దార్ పురుషోత్తం మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టే జనగణన కార్యక్రమం అత్యంత కీలకమైందని, అందులో సేకరించే సమాచారం ఆధారంగా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని తెలిపారు. అధికారులు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించి జనగణన ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

### ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాలతో

# రంజాన్ మాసం సందర్భంగా తోఫా పంపిణి

### చేసిన ఐజ కాంగ్రెస్ పార్టీ నాయకులు

అలంపూర్ మార్చి 16 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రెటరీ చతిస్గడ్ ఇంచార్జ్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 19 వార్డ్ నందు మాసూమ్ పీర్ దర్గాలో మత పెద్ద సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ముస్లిం రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉండే ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు సహాయంగా రంజాన్ తోఫాలను మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప ,రాష్ట్ర అధికార ప్రతినిధి కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి,కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి, కౌన్సిలర్స్ ఫర్విన్ తప్సం మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు, రాధాకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ముస్లిం కుటుంబ సభ్యులకు, మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం కుటుంబ సభ్యులు, మత పెద్దలు కాంగ్రెస్



పార్టీకి, తెలంగాణ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ,సాంబశివుడు,ఏక్లాస్ పురం నరసింహ, తుపత్రాల పాండురంగ,కొండ,ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల సహకారంతో మృతుడి కూతురు భవిష్యత్తుకు భరోసా...

### -పోస్ట్ ఆఫీస్‌లో రూ.92,100 ఫిక్స్డ్ డిపాజిట్

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన అనమేని అంజయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని కుటుంబానికి అండగా నిలిచేందుకు అంజయ్య మిత్రులు ముందుకొచ్చారు. సోమవారం రోజున అంజయ్య కూతురు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోస్ట్ ఆఫీస్‌లో ఆమె పేరుపై సురక్షణ యోజన పథకం కింద రూ. 92,100లను ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ మొత్తాన్ని 2001-2002 వ పదవ తరగతి మిత్రులు, ఫ్రెండ్షిప్ సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు కలిసి సేకరించి జమ చేయడం విశేషం. అంజయ్య కుటుంబానికి అండగా నిలిచి, అతని కూతురు భవిష్యత్తు భద్రంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మిత్రులు చూపిన ఈ సహకారం అభినందనీయమని, సమాజానికి ఆదర్శంగా నిలిచే కార్యక్రమమని



పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు, మిత్రులు మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సొసైటీ లో భాగస్వాములే.. డిమాండ్ వద్దు

### - మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్

పాపన్నపేట, మార్చి 16, విజన్ ఆంధ్ర; ట్రాన్స్ జెండర్లు ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ వారికీ సూచించారు. సోమవారం పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అధికారులు నిర్వహించిన అవగాహన సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. సొసైటీలో అందరూ భాగస్వాములే అని,వివిధ గ్రామాలు, ఏడుపాయలలో శుభ కార్యాలలో ఇష్టా రీతిన డబ్బులు డిమాండ్ చేయవద్దన్నారు. గౌరవంగా ప్రవర్తించని యెడల చట్టం పరంగా చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి హేమాభార్గవి,సిఐ జార్జి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.



## నూతన జిల్లా కలెక్టర్‌ని సన్మానించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 16 (విజన్ ఆంధ్ర) : జోగుళాంబ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అలంపూర్ శాసనసభ్యులు విజయుడు నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పూలే బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పెండింగ్ పనులపై పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల రంగారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ ఫెయిర్‌లో అద్భుత ప్రదర్శనలు కనబడచిన మేరీమోత విద్యార్థులు

**-ఏ పోటీలో అయినా పెంట్లవెల్లి మేరీ మాత విద్యార్థులకు మరొకరు సాటి లేరు!**

**-చదువుతోపాటు స్కిల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన పెంట్లవెల్లి మేరీమాత హై స్కూల్!**

**- సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్! వివిధ పాఠశాలలు!**

కొల్లాపూర్ మార్చి 16 : (విజన్ ఆంధ్ర) : చదువుతోపాటు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పెంట్లవెల్లిలో ఉన్న మేరీ మాత హై స్కూల్ ప్రిన్సిపాల్ జోబీ జోసెఫ్ , ఉపాధ్యాయ యాజమాన్యం సోమవారం పాఠశాలలో సైన్స్ ఫెయిర్ డే ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్,మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా హాజరైన సర్పంచ్ ఉపాధ్యాయులు మేరీ మాత విద్యార్థులు చేసిన సైన్స్ ఒక్కొక్క ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించారు. గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు తయారుచేసిన గుండె ను , ఐ యాం చిట్టి రోబో ను , ఎత్తుకొలతల మిషన్, సోలార్ సిస్టం , ఆటోమేటిక్ ఫైర్ డిటెక్షన్ సిస్టం, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ సిస్టం , వాటర్ ప్యూరిఫికేషన్ , గ్యాస్ లీకేజ్ సైరన్ సిస్టం ను , రైతుల కోసం పెట్రోల్ డీజిల్ లేని ఎలక్ట్రిసిటీ ట్రాక్టర్ ను, గ్రాస్ కట్టర్ ,ఇలా వివిధ రకాలైన ప్రాజెక్టులను మేరీ మాత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంత చిన్న వయసులో చేయడం ఎంతో సంతోషంగా ఉందని , ఈ పాఠశాల కార్పొరేట్స్ స్కూల్ లను ఢీకొట్టే విధంగా పెంట్లవెల్లి గ్రామంలో ఉండడం ఇందులో చదువుతున్న



విద్యార్థులు భవిష్యత్ తరాలు మేధావులు అవుతారని ఆమె అన్నారు. అందుకు పాఠశాల ప్రిన్సిపాల్ జోబి జోసెఫ్‌ను సర్పంచ్ అభినందించారు. అలాగే పాఠశాలకు తాము కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల మీటింగ్లో మేరీ మాత పాఠశాల ప్రిన్సిపల్ జోబి జోసెఫ మాట్లాడుతూ, మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల పోటీల్లో ముందున్నారని సైన్స్ డే రోజు వివిధ రకాలైన ప్రాజెక్టులను చేసి గ్రామ సర్పంచిని , తల్లిదండ్రులను వివిధ పాఠశాలలనుంచి వచ్చిన ఉపాధ్యాయులను విద్యార్థులను ఆనందపరచారని ఆయన అన్నారు. అలాగే తల్లిదండ్రుల సమావేశంలో కొన్ని సూచనలు చేశారు, స్కూల్ నుండి ఇంటికి వచ్చిన విద్యార్థులకు మొబైల్ ఫోన్లోని ఇవ్వద్దని, పిల్లల క్రమశిక్షణపై నిఘా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదే అని , అన్యువల్ డే ను ఏప్రిల్ 24 రోజు నిర్వహిస్తున్నామని , అలాగే క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ డ్రెస్ లో కొద్దిపాటి మార్పులు చేసి డ్రెస్సులు మారుస్తున్నామని అన్నారు. మా ఆహ్వానం మేరకు పాఠశాలలో జరుగుతున్న సైన్స్ డే కార్యక్రమాన్ని చూడడానికి విచ్చేసిన వివిధ పాఠశాలల యాజమాన్యానికి పాఠశాలకు తోడుగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు మండల పెద్దలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , వివిధ పాఠశాలల ఉపాధ్యాయ యాజమాన్యం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాడి పశువుల అభివృద్ధి మన అందరి బాధ్యత...

**పాడి పశువులతో ఆర్థిక ఎదుగుదల...**

**ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మధు..**

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 16) : పాడి పశువుల అభివృద్ధి మన అందరి బాధ్యత పాడి పశువుల తో కుటుంబం ఆర్థిక ఎదుగుదల పొందుతుందని గ్రామ ఉపసర్పంచ్, శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టె మధు అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని మెట్ పల్లి గ్రామంలో మొలంగూర్ పశు వైద్యశాల, పశు వైద్య అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ ఉపసర్పంచ్, ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాడి పశువుల పెంపకంతో కుటుంబాలు ఎంతో ఆర్థికంగా ఎదురుగా వచ్చునని పాడి పశువుల పెంపకం మన మనందరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పశువుల పెంపకానికి ముందుకు సాగి పశు అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని మధు సూచించారు ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి మీ మాధవరావు రైతులు, పాడి రైతులు, పశువుల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ స్థలం కబ్జా గురించి కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతు...

కుకునూరుపల్లి, మార్చి 16, విజన్ ఆంధ్ర : కాలువ స్థలం కబ్జా గురించి కుకునూరుపల్లి మండల కేంద్రానికి చెందిన మన్నే ఇస్తారి అనే రైతు సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. 131సర్వే నెంబర్ లో గతంలో ప్రభుత్వం మహాత్మా గాంధీ సుజల స్రవంతి పథకం కింద భూములను సేకరించి నష్టపరిహారం చెల్లించందని.. నాటి నుండి తన సొంత పొలంలోకి ఆ దారి గుండానే వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ మధ్య కాలంలో కొంతమంది వ్యక్తులు ఆ ప్రభుత్వ దారిని, ఇటు చెరువు నుండి తన సొంత పొలంలోకి వెళ్లే దారిని అచ్చు కట్టి పొలం లాగా తయారు చేశారని ఆరోపించారు. వ్యవసాయం చేసుకుంటే కానీ పూట గడవని పరిస్థితి లో ఉన్న తన కుటుంబం గతంలో ఎంఆర్వో కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, కలెక్టర్ ఆదేశించిన కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రెవిన్యూ అధికారులు స్పందించి తగు న్యాయం చేయాలనీ రైతు కోరాడు..

## మర్పల్లిలో ఘనంగా పారిశుద్ధ్య కార్మికుల సన్మానం

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సేవా కార్యక్రమాలు**

**క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండటానికి ప్రధాన కారణం పారిశుద్ధ్య కార్మికులే: రామేశ్వర్ సర్పంచ్**

మర్పల్లి, మార్చి 16 (విజన్ ఆంధ్ర):గ్రామం క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండటానికి ప్రధాన కారణం మన పారిశుద్ధ్య కార్మికులే. వారి ఆరోగ్యం, బాగుండటం మనందరి బాధ్యత అని సర్పంచ్ రామేశ్వర్ పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. వారి కష్టానికి గుర్తింపుగా కార్మికులను శాలువాలతో సన్మానించి, గౌరవ పూర్వక వాతావరణంలో అభినందనలు తెలిపారు.కేవలం సన్మానానికే పరిమితం కాకుండా, మానవతా దృక్పథంతో ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను సర్పంచ్ మరియు పంచాయతీ బృందం పంపిణీ చేశారు.కార్మికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ... ప్రజాపాలనలో భాగంగా వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం అని తెలిపారు. గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. వారి ఆరోగ్య సమస్యలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్న సర్పంచ్, వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి తగిన సూచనలు, మందులు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సాయం



పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, ఉపసర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపిటిసి శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్ ,వార్డు మెంబర్లు దామోదర్ పసుల మారుతి, బక్క మహిపాల్, సీనియర్ నాయకులు దివాకర్, రాములు నరసింహులు యాదవ్, రంజిత్ నర్సింలు,వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డిపల్లిలో గ్రామసభ సమావేశం

మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ లపంగి నర్సింహా అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా సర్పంచ్ లపంగి నర్సింహా మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో గ్రామంలో తాగునీరు, మౌలిక వసతులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి నజీరా, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## లక్కవరంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన



అనంతగిరి, మార్చి 14 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులు సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి,అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి,ముఖ్య నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పిఎసిఎస్ గొండ్రియాల మాజీ చైర్మన్ బుర్ర నర్సింహారెడ్డి, బుర్ర పుల్లారెడ్డి,వార్డు సభ్యులు మంద భవాని,మంద వెంకటేశ్వర్లు, ఇలవల రమాదేవి,పంచాయతీ కార్యదర్శి త్రివేణి,సురేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కబీర్ సాహెబ్,వి.పుల్లారెడ్డి,జ్యోతి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వహకుల పెండింగ్ బిల్లులు వెంటనే అందజేయాలి..

## కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలి...



విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 16) : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉ త్వ పాఠశాలలో మధ్యహ్న భోజన ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి విద్యార్థులకు అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిట్టల సమ్మయ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వము అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు పెండింగ్ బిల్లులు వెంటనే అందజేయాలని, నేడు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టడంతో ముందస్తుగా కేశవపట్నం పోలీసులు మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షుడు సంఘ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని, తమకు రావాల్సిన బకాయిల కోసం హక్కుల సాధన కోసం సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. నిరసన కార్యక్రమానికి బయలుదేరుతారు అనే నేపంతో సంఘం నాయకులను నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బందిస్తే ఉద్యమాలు ఆగని, ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే బకాయి ఉన్న ఏజెన్సీల బిల్లులు విడుదల చేయాలి, మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ప్రభుత్వమే నాణ్యమైన కోడిగుడ్లు అందజేయాలని, డిమాండ్ చేశారు నిర్లక్ష్యం చేస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని సమ్మయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ సాయిలు ,జిల్లా కార్యదర్శి కొండ రజిత, తదితరులు ఉన్నారు.

# అబ్బాయిపాలెం శివారులో గంజాయి రవాణా..



## ఇద్దరు అరెస్ట్,

## కిలో గంజాయి, బైక్ స్వాధీనం..

## ఎస్సై వీరభద్ర రావు..

మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారులో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మరిపెడ పోలీసులు అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు మరిపెడ ఎస్సై వీరభద్రరావు సిబ్బందితో కలిసి సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్యూక్ బైక్‌పై గంజాయి తీసుకువచ్చి అమ్మేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారు మోతె మండలానికి చెందిన బానోతు సింహాద్రి, జరుపుల సింహాద్రి గా పోలీసులు గుర్తించారు.వారి వద్ద నుంచి ఒక కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.అదేవిధంగా గంజాయి రవాణాకు ఉపయోగించిన కేటీఎం డ్యూక్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.

నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.గంజాయి పట్టివేతలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది సాయికిరణ్, శ్రీనివాస్,గణేష్, రవీందర్,రమేష్ లను ఎస్సై అభినందించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## మద్దతు ధర 2400 రూపాయలు కేటాయించాలి.

## సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్



మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని తానంచర్ల,మూలమర్రి తండ వాల్య తండా,కోట్యా తండా, గిరిపురం,రాంపురం, చిల్లంచర్ల, మరిపెడ, గుండెపూడి, ఎల్లంపేట, ఎడ్జెర్ల, పురుషోత్తమాయగూడెం, ధర్మారం,మరియు తదితర తండాలలో,వందల ఎకరాలలో,మొక్కజొన్న పంటను విస్తారంగా రైతులు వేయడం జరిగింది,అని సిపిఎం మండల కార్యదర్శి తెలియజేశారు, మొక్కజొన్న పంట దాదాపుగా కోతకు వచ్చిన సమయం అయ్యింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలూ ప్రారంభించలేదు, కొనుగోలు కేంద్రాలు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరా నికి మొక్కజొన్నకి మద్దతు ధర 2225 రూపాయలు కేటాయించిన ప్పటికీ,ఇవి రైతుకు ఏమాత్రం కూడా గిట్టుబాటు ధర సరిపోవడం లేదని తెలియజేశారు,ఒక ఎకరా కి మొక్కజొన్నకు పెట్టుబడి దాదాపు రూ.28 వేలు ఖర్చు వస్తుందని చెప్పారు, మద్దతు ధర కనీసం రూ.2400 ఒక్క క్వింటాల్ కి ఇస్తే సవాబ్ గా ఉంటుందని తెలియజేశారు,

**దలారులను నియంత్రించలేకపోతున్న ప్రభుత్వం**

రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు మద్దతు ప్రకటించినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ధలరులే ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతునాది, వీరు కొనుగోలు చేసిన ధాన్యాన్ని స్టోర్ చేసుకుని, అధిక ధర వచ్చినప్పుడు వీరు మార్కెట్ యార్డులలో,యాజమాన్యాలు అమ్ముకుంటునరాని ఆయన వాపోయారు,దీని ద్వారా రైతులూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం తక్షణమే వీరి మీద కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వమే ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మించి మొక్కజొన్నను కొనుగోలు చేసే వరకు పోరాడుతామణి మరొకసారి హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పార్టీ ఆర్గనైజర్ కామ్రేడ్ బాణాల రాజన్న, రైతు సంఘం మండల నాయకులు నలబోలు లక్ష్మారెడ్డి,భూక్య బద్రు, భూక్య అనిల్,రైతులు భూక్య మౌనిక,భూక్య సుగుణ, గణేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు,

# దొంగ హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్



- ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం.
- భాజపా మండల పార్టీ అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి.
- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందూరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

నందిగామ:మార్చ్ 16(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తి వైఫల్యం చెంది పేద ప్రజలను మోసం చేసిందని,దొంగ హామీలతో రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో గద్దెనెక్కిందని నందిగామ భాజపా మండల అధ్యక్షుడు వడ్ల అరవింద చారి విమర్శించారు.ప్రభుత్వ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తి వైఫల్యం చెందిన సందర్భంగా రాష్ట్ర పార్టీ బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు మండల బీజేపీ అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందూరి మనోహర్ రెడ్డి సమక్షంలో నందిగామ మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిందని, రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని అన్నారు.రైతు భరోసా,నిరుద్యోగ భృతి,ఇందిరమ్మ ఇళ్లు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అని అనేక రకాల అమలు కాని హామీలతో నమ్మించి ప్రజల గొంతుకోసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.అమెరికా, ఇజ్రాయెల్,ఇరాన్ దేశాల వల్ల యుద్ధాలు జరుగుతుంటే మిగతా దేశాల్లో పెట్రోలియం, గ్యాస్ ధరలు పెంచిన భారత్ లో మోదీ ప్రభుత్వం పేద ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా అన్ని చర్యలు తీసుకుని అందుబాటులో ఉంచారని కొనియాడారు. నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలని, అలాగే మండల రెవెన్యూ అధికారిగా మీ పరిధిలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని,కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేక పోయారని విమర్శించారు.ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా,భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదన్నారు.ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.అదేవిధంగా వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదని,మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని,ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నివాస,ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్,జిల్లా గిరిజన మోర్చా నాయకులు మోహన్ సింగ్,మాజీ మండల అధ్యక్షులు సుధాకర్ అప్పా, సీనియర్ నాయకులు ప్రముఖన్యాయవాది వడ్ల ప్రభాకర్ చారి,మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్ గుప్తా,ప్రధాన కార్యదర్శి హేమంత్ నాయక్,మల్లేష్,రాజశేఖర్,ఓబీసీ మోర్చా నాయకులు విక్రాంత్, బాల్ శెట్టి సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కొనాయిపల్లిలో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

### -సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభం

దౌల్తాబాద్, మార్చ్ 16(విజన్ ఆంధ్ర): గ్రామాభివృద్ధితో పాటు గ్రామీణులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉపాధి హామీ పనులను సోమవారం కొనాయిపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పనుల్లో పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఏ మహిపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మనోజ్, ఉపసర్పంచ్ బందారం శామవ్వ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎండలు

### జగిత్యాల జిల్లాలో 40 డిగ్రీలు దాటిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు- ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

### అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక



జగిత్యాల ఆర్ సి మార్చి 16 మార్చి తొలి దశలోనే ఎండలు మండుతున్నాయి. జిల్లలో పలు చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 నుండి 40 డిగ్రీలు దాటాయి. గతేడాది కంటే ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చెప్పింది. చిన్న పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ ఏడాది అధిక వర్షపాతం, ఎక్కువ చలి తీవ్రత వల్లే ఎండలు అధికంగా ఉంటాయని పేర్కొంది.

అత్యధిక ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉంటాయి

ఈ సీజన్లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశమున్నదని హెచ్చరించింది. తరుచుగా తగిన మోతాదులో నీరు తాగాలని సూచించారు. మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు ప్రయాణాలను తగ్గిం చుకోవాలని కోరారు. ముఖ్యంగా రాయికల్, సారంగాపూర్, కోరుట్ల, ధర్మపురి ఏరియాల్లో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి.

# బర్ధిపూర్ గ్రామంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

బర్ధిపూర్, మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో సోమవారం గ్రామ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఘనంగా సన్మానించడం జరిగింది. అదే విధంగా మహిళా వార్డు సభ్యులకు, వైద్య బృందానికి, పాఠశాల ఉపాధ్యాయనీయులకు, మహిళా సంఘ సభ్యులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్ మాట్లాడుతూ, మహిళాభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు కల్పించిందని, వాటిని మహిళలు సద్వినియోగించుకోవాలని, మహిళా అభివృద్ధికొరకు పాటుపడాలని ఆయన అన్నారు. మహిళలను అత్యున్నత స్థాయికి ఎదగడానికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి కొరకు, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. గ్రామ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయురాలు, మహిళా సంఘాల సభ్యులు, సెక్రటరీ వసంత్‌రావు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం బర్ధిపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా



పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి.... .

### సామాన్యులపై ఆర్థిక భారం.. గ్యాస్ ధరను పెంచిన కేంద్ర ప్రభుత్వం...

### సిపిఐ మండల కార్యదర్శి సమ్మయ్య....




శంకరపట్నం, (విజన్ ఆంధ్ర) మార్చ్ 16 :గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై ఆర్థిక భారాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆరోపించారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ, గ్యాస్ బండను నెత్తిన పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడారు. ఇరాన్ ,ఇజ్రాయిల్ ,అమెరికా యుద్ధల నేపథ్యంలో ఇండియాలో చమురు ధరలను పెంచారని, అందులో భాగంగా పేద ప్రజానీకం వినియోగించే వంటింటి గ్యాస్ ధర కూడా పెంచడం జరిగిందని, దేశవ్యాప్తంగా ఉన్న నిరుపేదల నుండి ధనికుల వరకు గ్యాస్ వినియోగం చేయడం జరుగుతుందని, పేద కుటుంబాల పైన పెంచిన ఆర్థిక భారం పడి బ్రతకే భారంగా మారుతుందని, కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను ఆదుకునేందుకు పెంచిన గ్యాస్ ధరను వెంటనే దించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గ్యాస్ బండ నెత్తిన పెట్టుకొని విద్యుత్ నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయాలు చేసినట్లు సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదారి లక్ష్మణ్, శ్రీనివాస్, తిరుపతి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వారసంత వేలం

కాగజ్ నగర్ మార్చ్ 16(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల గ్రామ పంచాయతీ కి సంబదించిన పశువుల సంత, కూరగాయల వారా సంత యొక్క వేలం 2026-2027 సంవత్సరం కి గాను ఈ నెల 18 బుధవారం ఉదయం 11:00 గంటల ఎంపీడీఓ కోట ప్రసాద్,సర్పంచ్ నక్క శంకర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కావున ఆసక్తి గల వారు వేలం పాట లో పాలుగోనవలిసింది వారు తెలిపారు.

# కలెక్టర్ చేర్యలతో అధికారుల గుండెల్లో గుబులు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి )మార్చ్ 16 : నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజక వర్గంలోని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విశ్రుత తనిఖీలతో నియో జిక వర్గంలోని ప్రభుత్వ ఉద్యోగుల గుడెల్లో గుబులు లేపుతుంది. కలెక్టర్ త్వనిఖీ చేసిన ప్రతి చోట అవినీ తికి పాల్పడిన వారిని విధులనుండి తొలగించడంతో, బాల్కొండ, వెల్పూర్,భీంగల్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఎర్గట్ల, మెశీడోరా,ముప్కాల్,మండలాల్లోని రెవిన్యూ, పంచాయతీ రాజ్, వెలుగు,ఉపాధి హామీ, నీటిపారు దల విద్యా మరియు వ్యవసాయ శాఖ ఉన్నతాధి కారులు కార్యాల యాల ఉద్యోగులు ప్రభుత్వ సమ యాన్ని కంటే అరగంట ముందుగానే ఉదయం (10:00) అధికారులు విధులకు హాజర వుతు న్నారు.గతంలో అధికారు లు రోజు 11 లేదా 12 దాటిన తర్వాతనే కార్యాలకు వచ్చి సాయంత్రం 4:00 కాగానే ఇండ్లలోకి వెళ్లి పోయేవారు. ఏప్పుడు ఏక్షణాన తమ కార్యాలకు కాలెక్టర్ వస్తుందో అనే భయంతో ఉద్యోగులు విధుల్ని సక్రమంగా నిర్వహన చేసుకో వడం విశేషం.దీని కశీతటికి ప్రధాన కారణం జిల్లా కేంద్రంలో ప్రజా వాణి ఉన్న బాల్కొండలోని మోడల్



స్కూల్ లను కలెక్టర్ మార్చి 09 సోమవారం ఆకస్మి కంగా తనిఖీలు చేసి కేర్ టేకర్ ఎం.వీణ విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో బాల్కొండ నియోజ కవర్గం లోని ప్రభుత్వ ఉద్యోగుల్లో భయం వేస్తుందనే చెప్పవచ్చు.

–"నిద్రలేమి రాత్రుల్లో గడుపు తున్నట్టు " ఇసుక మాఫియా

–కలెక్టర్ అంటే హడల్

నిజామాబాదు జిల్లా లో ఇసుక మాఫియా కు పెట్టింది పేరు, నిజామాబాదు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి వచ్చిన తర్వాత అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చెర్యలు తప్పవని కలెక్టర్ మార్చి 09 సోమవారం హెచ్చరికలు జారీ చేయడంతో ఇసుక మాఫియా గుండెల్లో గుబులు పుట్టుకుంది. ఇసుక మాఫియా ముఠాలోని ఇరు పార్టీల రాజకీయ అగ్ర నాయ కులు "నిద్రలేమి రాత్రుల్లో గడుపు తున్నట్టు " తెలుస్తుంది. జిల్లా కలెక్టర్ మాత్రం నిజామా బాదు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో నూ ఇసుక అక్రమ రవాణా జరగ కూడ దని,ఇసుకను అక్రమంగా తవ్వకం లేదా రవాణా చేయడం జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.కాని ఇశీది రమ్మ ఇల్లు, ప్రభుత్వ పనులకు మాత్రం ప్రభుత్వ నిబంధన లైన మన ఇసుక వాహనం ఆన్‌లైన్ యాప్ ద్వారానే అనుమతులు తీసుకొని (ఆన్లైన్) రవాణా చేసుకోవాలని వినియోగదారులకుసూచించార. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇసుక కావలసి వస్తే మండలా ల్లోని ఆయా తహసీల్దార్ వద్ద అనుమతులు తప్పని సరి ఆమె వివరించారు.

## తంగేళ్ళగూడెంలో సంఘ బంధ కార్యాలయానికి భూమి పూజ



పెన్ పహాడ్, మార్చి 16( విజన్ ఆంధ్ర ) : మండల పరిధిలోని తంగేళ్ళగూడెం గ్రామంలో సోమవారం నాడు మహిళా సంఘాల బలోపేతానికి నిదర్శనంగా సంఘ బంధ కార్యాలయ నిర్మాణానికి అత్యంత వైభవంగా భూమి పూజ నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, స్థానిక సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లుతో కలిసి శాస్త్రోక్తంగా ఈ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామాభివృద్ధిని కాంక్షించి ఈ కార్యాలయ నిర్మాణం కోసం విలువైన స్థలాన్ని విరాళంగా అందజేసిన దాతలు బల్లూరి అంజయ్య,జంగిలి వెంకటేశ్వర్లును గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లుతో పాటు స్థల దాతలైన అంజయ్య, వెంకటేశ్వర్లులను సంఘ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ నాయకులు గుర్రం అమృతా రెడ్డి, రాములతో పాటు సంఘ బంధం అధ్యక్షురాలు కానుగ విజయ, కార్యదర్శి పందుల సంధ్య, సభ్యులు ఆదిలక్ష్మి, ప్రవంతి, ఎల్లయ్య మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ ధర తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



చిలుకూరు మార్చి 16 :( విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ చిలుకూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ నందు కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్ లతో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం వలన సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చి సామాన్య ప్రజలను ఆదుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా ల మధ్య జరుగుతున్న యుద్ధం ప్రభావం వల్ల దేశంలో నెలకొన్న సంక్షోభాలను దృష్టిలో పెట్టుకొని ప్రేక్షక పాత్ర వహించకుండా యుద్ధం ముగిసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చొరవ తీసుకొని ప్రయత్నం చేయాలన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### -టియుజేఏసి జిల్లా అధ్యక్షులు చిట్టెం కిష్టన్న

-గద్వాల మార్చి 16 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల ( టియుజేఏసి) రాష్ట్ర కమిటీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు చిట్టెం కిష్టన్న కు జిల్లా బాధ్యత అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల కోసం నాకు ఇచ్చిన జిల్లా బాధ్యతను ఐక్యంగా కలిసి పోరాడుదాం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. తెలంగాణ హైకోర్టు స్పందించి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను గుర్తించడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు వెంటనే అమలు చేయాలని కోరారు.

# కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ పై ప్రజావాణిలో ఫిర్యాదు

### - భవన స్థల విషయంలో ఫిర్యాదు చేసిన కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం భవనం సభ్యులు

కొల్లాపూర్ మార్చి 16 : ( విజన్ ఆంధ్ర) : అభ్యుదయ ముదిరాజ్ వికాస్ సేవా సంస్థ, కొల్లాపూర్ పట్టణానికి చెందిన సంఘం వ్యక్తులు తేదీ 16/03/2026న జిల్లా ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ పై ఫిర్యాదు చేశారు. ప్రజావాణి పత్రం (క్రమ సంఖ్య: 34) విషయంలో, సంబంధిత కార్యాలయం మునిసిపల్ కమీషనర్ కొల్లాపూర్ దృష్టికి తీసుకురాబడింది .

గత మునిసిపల్ కమీషనర్ విక్రమసింహారెడ్డి కొల్లాపూర్ మునిసిపల్ కమీషనర్ గా ఉన్న సమయంలో తేది : 15-11-2021 నాడు రాజా ప్యాలస్కు దక్షిణ భాగంలో ఉన్న ముదిరాజ్ సంఘ భవన స్థలం బ్లాక్ ల విషయంలో ఇచ్చిన ప్రొసీడింగ్ జి/180/కొల్లాపూర్/2021 పూర్తి స్థాయిలో తప్పుగా ఉన్నదని, ఇట్టి ప్రొసీడింగ్ గౌరవ ఉన్నత న్యాయ స్థానాన్ని సహితం ప్రక్కదోవ పట్టించిందని,ఇట్టి ప్రొసీడింగ్ కారణంగానే ముదిరాజ్ సంఘ భవనం కూల్చివేతకు గురి అయిందని.

ముదిరాజ్ కమ్యూనిటీ సభ్యులు తెలిపారు. అలాగే మున్సిపల్ కార్యాలయం నుండి తేది : 23-09-2023 నాడు భవన నిర్మాణం కోసం 3 వ, బ్లాక్ లో 500 చదరపు గజాలకు సైట్ ఇన్స్పెక్షన్ చేసి ఇచ్చిన ఇన్వెంట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అప్రోల్ పర్మిషన్ నెం. ఎల్ .నెంబర్ 318238/కో ల/0062/2023 ప్రకారమే నిర్మాణ అనుమతులు పొంది హార్డ్ కాపీ తమ కార్యాలయం నుండి తీసుకొని, భవనం నిర్మించడం జరిగిందని. రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ కూడా దీనిని తన సర్వే రిపోర్ట్ ద్వారా సమర్థించారని, కానీ

విక్రమసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ బ్లాక్ ల విషయంలో ఇచ్చిన పై తప్పుడు ప్రొసీడింగ్ కారణంగానే ముదిరాజ్ భవనం కూల్చివేతకు గురి అయింది అని వాళ్లు అన్నారు.తక్షణం ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ అట్టి ప్రొసిడింగ్ విషయంలో పునర్ పరిశీలన చేసి ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి న్యాయం చేసే విధంగా చూడాలని నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ ని కోరారు.అందుకు వారు త్వరలో మున్సిపల్ కమిషనర్ కొల్లాపూర్ గారితో భేటీ ఐ పరిష్కార మార్గం చూపుతామని స్పందించారు అని ముదిరాజ్ కమ్యూనిటీ జనరల్ సెక్రెటరీ తూర్పు కుమారస్వామి ముదిరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్‌లో మురుగు కంపు

### -అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం!
### -అరకొర పనులతో తప్పని ఇబ్బందులు..
### -కాలిపోయిన మిషన్ భగీరథ పైపులు

?చర్ల, మార్చి 15 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీ సిబ్బంది చేస్తున్న అరకొర పనుల వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొద్ది రోజులుగా ఇక్కడ జరిగిన డ్రైనేజీ పనుల్లో జాప్యం నెలకొనడం, మరమ్మతుల పేరుతో తీసిన గుంతలను పూడ్చకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

?మురుగు గుంతలతో దోమల స్వైరవిహారం

?పారిశుధ్య కార్మికులు కాలువలను శుభ్రం చేసి, ఆపై మరమ్మతుల కోసం తీసిన గోతులను అలాగే వదిలేయడంతో అవి మురుగునీటి కుంటలుగా మారాయి. దీనివల్ల ఈ ప్రాంతంలో దోమలు విపరీతంగా పెరిగిపోయి, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, కనీసం గుంతలు పూడ్చే బాధ్యత కూడా తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

?తగలబడిన భగీరథ పైపులు – వ్యక్తి దురుసు ప్రవర్తన

?ఇదే ప్రాంతంలో మరో ఘోరం జరిగింది. మురుగు మరియు చెత్త పేరుకుపోవడంతో, అక్కడే నివసించే ఒక వ్యక్తి అనాలోచితంగా చెత్తకు నిప్పు పెట్టాడు. ఈ మంటలు కాస్తా పక్కనే ఉన్న మిషన్ భగీరథ పైపులకు అంటుకోవడంతో అవి పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వ ఆస్తి నష్టం వాటిల్లడమే కాకుండా, తాగునీటి సరఫరాకు ఆటంకం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై సదరు వ్యక్తిని వివరణ కోరగా, బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తూ స్థానికులతో దురుసుగా ప్రవర్తించడం గమనార్హం.

?అధికారులు స్పందించాలి

?ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న పారిశుధ్య సమస్యను వెంటనే పరిష్కరించాలని, కాలిపోయిన మిషన్ భగీరథ పైపులను పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బందిపై, అలాగే ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వీడి చెత్త తగలబెట్టడంతో కాలిబూడిదైన మిషన్ భగీరథ పైపులు. తాగునీటి సరఫరాకు ఆటంకం కలిగించిన బాధ్యులపై చర్యలేవి అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# గొంతు ఎండిన వరి పొలాలు.. కన్నీరు పెడుతున్న సాగుదారులు!

పెన్ పహాడ్, మార్చి 16 ( విజన్ ఆంధ్ర ): అన్నం పెట్టే అన్నదాతకు కష్టం వచ్చింది. అప్పులు తెచ్చి, చెమటోడ్చి పండించిన పంట కళ్లముందే ఎండుతుంటే రైతన్న గుండె తరుక్కుపోతోంది. మండల పరిధిలోని గాజుల మల్కాపురం, చిదెళ్ల తో పాటు వివిధ ఎంపీటీసీ స్థానాల పరిధిలోని గ్రామాల్లో వరి సాగు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. పొట్ట దశకు వచ్చిన పంట, చేతికి అందుతుందన్న తరుణంలో నీరు లేక ఎండిపోతుండటం ఇక్కడి రైతులను దిక్కుతోచని స్థితిలోకి నెట్టింది. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్న ఈ ప్రాంత రైతులకు ఈ ఏడాది సాగు భారమైంది. సాగునీరు అందక గత్యంతరం లేని స్థితిలో ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా పొలాలకు నీళ్లు పారిస్తున్నారు. వేల రూపాయలు వెచ్చించినా ట్యాంకర్లు కూడా సకాలంలో అందుబాటులో లేకపోవడంతో పంట ఎండిపోయి బీళ్లుగా మారుతోంది. వారాబందీ (నీటి విడుదల షెడ్యూల్) అమలులో ఉన్నప్పటికీ, అది కేవలం ఎగువ ప్రాంతాలకే పరిమితమవుతోందని, దిగువన ఉన్న తమకు చుక్క నీరు కూడా అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కటైన రైతన్నలు – 'లిఫ్ట్ సాధన సమితి'గా పోరాటం:

ప్రభుత్వ యంత్రాంగం నుంచి స్పందన కరువవ్వడంతో, వివిధ గ్రామాల రైతులందరూ కలిసి వాట్సాప్ వేదికగా ఒకటయ్యారు. "లిఫ్ట్ సాధన సమితి" పేరుతో ఒక గ్రూపును ఏర్పాటు చేసుకొని, తమ పొలాలకు నీరు అందించే వరకు పోరాడాలని నిర్ణయించుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్య తీవ్రంగా ఉన్నా, పాలకులు గానీ, అధికారులు గానీ కనికరించడం లేదని వారు వాపోతున్నారు.

పంట పెట్టాం. పంట చేతికొస్తేనే మా బతుకులు గడుస్తాయి. కళ్లముందే పొలం ఎండిపోతుంటే ప్రాణం పోతున్నట్లు ఉంది" అని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, ఎండిపోతున్న వరి పొలాలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జ్యూడిషియల్ కమిటీని మాత్రమే ఒప్పుకుంటాం



యాదాద్రి మార్చి 16 వలిగొండ (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించడానికి జ్యుడీషియల్ కమిటీని మాత్రమే ఉద్యమకారులు ఒప్పుకుంటారని కానీ రాజకీయ లేదా అప్పటి టీజేఏసీ నాయకులతో కమిటీ వేస్తే ఉద్యమకారులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని అలాంటివి కాకుండా జ్యుడీషియల్ చట్టబద్ధత కలిగిన కమిటీని మాత్రమే ఉద్యమకారులను గుర్తించడానికి వేయాలని మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.



## సొంత నిధులతో మట్టి రోడ్డు వేయించిన కౌన్సిలర్ దూత మల్లేష్

చేవెళ్ల,మార్చి 16 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ దూత మల్లేష్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం కావాలనే ఉద్దేశంతో సొంత నిధుల నుంచి దాదాపు రూ.4 లక్షలు ఖర్చు చేసి మొండివాగు నుండి ఊరెళ్ళ వెళ్లే మార్గంలో మట్టి రోడ్డు వేయించారు. ఆదివారం రోడ్డుపై మట్టిని పోయించి చదును చేయించడం ద్వారా మార్గాన్ని సక్రమంగా తయారు చేయించారు. గతంలో ఈ మార్గంలో ప్రయాణం కష్టసాధ్యంగా ఉండేది. రోడ్డు నిర్మాణంతో ప్రస్తుతం స్థానిక ప్రజలకు రాకపోకలు ఎంతో సులభంగా మారాయని వార్డు ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ దూత మల్లేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎండీ రఫీక్, నహీం, ఖదీర్, అఫ్జల్, దూత శ్రీశైలం, దాదే సాబ్, జహంగీర్, నవాజ్, తజముల్, శేఖర్, ఎజాస్, ఖలీల్, యూసుఫ్ అలీ, నసీం పాషా తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చెట్ల ముకుందాపురంలో పశువులకు 'గాలికుంటు' నివారణ టీకాలు



పెన్ పహాడ్, మార్చి 16( విజన్ ఆంధ్ర ) జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్నతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వెంకన్న మాట్లాడుతూ.. పశువులకు సోకే గాలికుంటు వ్యాధిని అరికట్టడానికి రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 112 పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భవాని, కృష్ణ, సంధ్య, సైదులుతో పాటు పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు నగేష్, మహబూబ్ అలీ, సైదులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్

**- సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ**

మర్రిగూడ, మార్చి 16: విజన్ ఆంధ్ర : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, వారి దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు.

సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల వైద్యాధికారి డా. శాలిని కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధనంజయ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, వేతనం ఇవ్వడం లేదన్నారు.

ఎన్నికల డ్యూటీలు, బిఎల్ఓ విధులు వంటి అదనపు పనులు అప్పగిస్తూ ఆశా వర్కర్లపై భారం పెంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే లెప్రసీ సర్వేకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు ఇప్పుడు మాట తప్పాయని విమర్శించారు.

ఈ నెల 20న ఎమ్మెల్యే కార్యాలయాల వద్ద వినతిపత్రాలు సమర్పించనున్నట్లు, అలాగే ఈ నెల 28న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మర్రిగూడ మండల కన్వీనర్ ఏర్పుల పద్మ, లపంగి తబిత, అందుగుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో 'ఆశా' ల సమస్యల పై చర్చించాలి

**చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**

కారేపల్లి,మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ సమస్యలపై చర్చించాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్స్ నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ కి రూ.18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, ఆశ వర్కర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టం చేయాలని,ఇన్సూరెన్స్, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.లేబర్ కోడ్ బిల్లులను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని,ఆశా వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని,ఆశా వర్కర్స్ వై వేధింపులు ఆపి,ఉద్యోగ భద్రత కల్పించాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు.కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా,ఈనెల 26వ తారీకున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధ,మండల అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల,పద్మ,కళ్యాణి,సరస్వతి,చంద్రమ్మ,నాగలక్ష్మి, దేవ కరుణ,నాగమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

బూర్గంపాడు మండలం ప్రతినిధి మార్చి 16(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బురంపాడు మండలం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బూర్గంపాడు తాసిల్ ఆఫీస్ ముందు ధర్నా బూర్గంపాడు మండల సమితి సిపిఐ పార్టీలి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. యుద్దాల వలన దేశంలో పెరిగిన నిత్యవసర వస్తువుల్లో భాగంగా గ్యాస్ ధరను తగ్గించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా సిపిఐ మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరావు జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు అలవాల సీతారామరెడ్డి మండల సీనియర్ నాయకులు సిద్ధారపు సుబ్బారెడ్డి ముదిగొండ బాలకృష్ణ బలరాం కూరపాటి దాసు కుంజా నాగరాజ్ సింగబోయిన వెంకటేశ్వర్లు సోయం విజయబాబు కొమరం రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# హుస్నాబాద్ ప్రాంతంలో రైలు కూత సాధ్యమే

**కేంద్రంలో,రాష్టంలో మన ఎంపీ,ఎమ్మెల్యే బలమైన మంత్రులుగా ఉన్నారు**

**- అఖిలపక్షంగా ఏర్పడి స్థానిక నేతలు కృషి చేయాలి**

**-హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత ప్రజల బలమైన ఆకాంక్ష**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 16 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో రైలుకూత వినబడాలని,చూడలేము వినలేము సాధ్యం కాదు మనప్రాంతానికి రైలుకూతనా అని అనుకున్న తరుణంలో ఈ ప్రాంత వాసుల రైల్వేమార్గం కావాలనే హుస్నాబాద్ ప్రాంత ప్రజలది బలమైన ఆకాంక్ష,కోరిక స్థానిక నాయకులు అనుకూలంగా తలుచుకుంటే సాధ్యమేనని ఈ ప్రజల ఆశలు అభిప్రాయం బలంగా కోరుకుంటున్నారు.హుస్నాబాద్ ప్రాంతవాసులు బలమైన ఆకాంక్ష.స్థానికముగా అన్ని పార్టీల నాయకులు తలుచుకుంటే సాధించ వచ్చునే అభిప్రాయం ప్రజల్లో కలుగుతుంది.సిద్దిపేట, జనగాం, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల మధ్యన ఎటు నలభై కిలోమీటర్ల దూరంలో ఉన్న నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ ప్రాంతానికి మంత్రి పదవి అంటేనే ఎన్నడూ అందరి ద్రాక్ష గానే ఉన్న తరుణంలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రిగా ప్రభుత్వంలో బలమైన ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యమైన స్థానంలో ఉన్నారు.కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి గెలిచిన బండి సంజయ్ కూడా కేంద్ర మంత్రివర్గంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుచరుడుగా బలమైన నాయకుడుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్నారు.

ఈ ప్రాంతానికి అదృష్టం కొద్దీ రెండు మంత్రి పదవులు వచ్చాయి.దింతో హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుందని ఏదైనా సాధించవచ్చునే ఆశలు ప్రజల్లో చిగురించాయి. అనుకున్నట్లుగానే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దుసుకుపోతున్న ఈ తరుణంలో వీరి హాయంలోనే ఇదే టర్ములో రైల్వే మార్గం కొరకు భూమి పూజ జరగాలని ఈ ప్రాంత వాసుల కరీంనగర్ నుండి జనగాం రైలుమార్గం వేయాలని అందుకు పరిశీలించాలని కోరిక ప్రజలు బలంగా కోరుతున్నారు.అందరూ ఒక తాటిపైకి వచ్చి స్థానిక నాయకులు అందరూ కలిసి కృషి చేస్తే ఇద్దరు మంత్రులతో రైల్వే మార్గం కొరకు చర్చిస్తే, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అని బలంగా ఒప్పిస్తే సాధ్యమవుతుందని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు. కరీంనగర్ నుండి జనగాం రైల్వేమార్గం వస్తే కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కరీంనగర్ మానకొండూరు హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో



వ్యవసాయపరంగా వ్యాపార పరంగా విద్యాపరంగా మరియు ఉపాధి అవకాశాలు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆర్థిక పరంగా ఈ ప్రాంతమైన వెనుకబడిన ప్రాంతానికి చెందిన ఈ ప్రజలు బ్రతుకులు బాగుపడతాయని ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతితముగా స్థానిక నేతలే ముందుకు వచ్చి అఖిలపక్షంగా ఏర్పడి కృషి చేయాలని కాంగ్రెస్ బిజెపి పార్టీలు పెద్దన్న పాత్ర పోషించాలని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, రైలు మార్గం పరిశీలించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.కేంద్రంలో రాష్ట్రంలో మన ఎంపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ఉండడం ఇలాంటి అవకాశం మళ్లీ ఈ ఈ ప్రాంతానికి రాదు అని రైల్వేమార్గం కొరకు కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు మేధావులు స్వచ్ఛంద సంస్థల నాయకులు విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు విద్యార్థి నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## తాటిగూడలో ఉచిత ఆరోగ్య శిబిరం



బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 16 విజన్ ఆంధ్ర :ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలం లోని తాటిగూడ గ్రామ పంచాయతీలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడావి వెంకటేష్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాకుండా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ప్రజల చెంతకే పాలన, ప్రజల వద్దకే ఆరోగ్యం అనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ 99 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నదని తెలిపారు. బి.పి., షుగర్ వంటి వ్యాధులు ముందుగానే గుర్తిస్తే నివారించవచ్చుని, అందరూ పరీక్షలు చేయించుకుని వైద్యులు సూచించిన మందులు వాడాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో వైద్యులు డా. రేవంత్ కుమార్, డా. అనిల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆశా వర్కర్లు ఉమా, అన్నపూర్ణ, రామదేవి, ఉపాధ్యాయులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు.

## బెల్లంపల్లిలో సీపీఐ రాస్తారోకో



బెల్లంపల్లిప్రతినిధి ఎమార్చి 16 విజన్ ఆంధ్ర : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమవారం కాంటా చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్యాస్ ధరల పెంపుతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్



బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 16 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి సబ్‌డివిజన్ నూతన ఏసీపీగా కిరణ్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.

ఉదయం బెల్లంపల్లి పట్టణం లోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ ఏసీపీగా పనిచేసిన రవికుమార్ డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయగా, ఆయన స్థానంలో హైదరాబాద్ డీఎస్పీ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న కిరణ్ కుమార్‌ను బెల్లంపల్లికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# దేవతల బావి స్థలంలో అక్రమార్కుల ఇంటి నిర్మాణం?

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**వెంటనే చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగు డివిజన్ ఇంచార్జ్ కవ్వవేణుగోపాల్ రెడ్డి డిమాండ్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 608 యందు అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని బిజెపి కిసాన్ సన్ డివిజన్ ఇన్చార్జి వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల యొక్క నిఘా లేకపోవడం వల్ల సిద్దిపేట్ రోడ్ దేవతల బాయి యందు బాల వికాస వాటర్ ప్లాంట్ ముందర అక్రమ కట్టడం జరుగుతున్న మునిసిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే 608 సర్వేనెంబర్ యందు 26 గంటల భూమి ఉన్నదని,దానిని గతంలోనే మున్సిపల్ కమిషనర్ కు మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన దానికి బౌండరీ పెట్టకపోవడంతో అక్రమార్కులకు అడ్డగా మారిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ రెవెన్యూ అధికారులు పట్టించుకోని అక్రమ కట్టడాలు మరియు బోర్లు మరియు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కవ్వ వేణుగోపాల్ రెడ్డి కోరుతున్నారు. గతంలో హుస్నాబాద్ మున్సిపల్ కు సంబంధించిన సర్వేయర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు గృహ నిర్మాణ వారితో కుమ్మక్కై భూమిని తక్కువగా చూపించడం జరిగిందని, రోడ్డును ప్రభుత్వ భూమిగా చూపిస్తూ వారి దగ్గర నుండి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినారని ఆరోపించారు. జిల్లా ఏడితో విచారణ జరిపించి సర్వే చేయించాలని కోరారు. లేకుంటే పెద్ద ఎత్తున అఖిలపక్షాలను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## తంగేళ్ల గూడెం అభివృద్ధికి 'సిరి' వెలుగులు: రూ. 5 లక్షలతో సిసి రోడ్డు పనులకు అంకురార్పణ



పెన్ పహాడ్, మార్చి 16( విజన్ ఆంధ్ర) : గ్రామ ముఖచిత్రాన్ని మార్చే దిశగా తంగేళ్ల గూడెం మరో అడుగు ముందుకు వేసింది. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రూ. 5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సిసి రోడ్ల పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు.

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, స్థానిక సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లుతో కలిసి ఈ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా తూముల భుజంగరావు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర ప్రగతి సాధ్యమని, తంగేళ్ల గూడెంను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ పందుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే తమ ప్రాధాన్యత అని, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా ఈ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమృత రెడ్డి, రాము, ఎల్లయ్య సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తైకాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వార్షిక సమావేశం

మర్కుక్, మార్చి 16 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వార్షిక జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని నల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ మాజీ కార్యదర్శి యాకస్వామికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. వివిధ అంశాలపై చర్చల అనంతరం ఈ క్రింది వాటికి సంబంధించి ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించబడ్డాయి. దివంగత యాకస్వామి కుటుంబానికి రాష్ట్ర సంఘం నైతిక మరియు ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తోంది.

మార్చి 25 మరియు 26 తేదీల్లో పీ వీ, సబ్-జూనియర్ మరియు క్యాడెట్ విభాగాలకు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లు మరియు ఎంపిక ట్రయల్స్ నిర్వహించడం. మేలో నేషనల్ టైక్వాండో రిఫరీ సెమినార్ నిర్వహించడం. నిష్క్రియ జిల్లాల అనుబంధాలను రద్దు చేయడం మరియు వాటి కోసం కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం. అన్ని జిల్లాలకు కొత్త అనుబంధ విధానాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు స్టేట్ జనరల్ సెక్రెటరీ వాహజ్ అల్లి టెక్నికల్ సెక్రటరీ గుర్రం కృష్ణ స్టేట్ ట్రెజరరీ మారుతి వరప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ మా ప్రత్యేక మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

**- తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి**

మల్హార్ మార్చ్ 16 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా ఆదివారం స్థానిక సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో పంచాయితీ పారిశుధ్య కార్మికులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం అని సర్పంచ్ బండి స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు కామ బాపు, కారోబార్ ఎండి అజ్మత్ అలీ, పంచాయతీ కార్మికులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రజా పాలన'లో పారిశుధ్య కార్మికులకు అరుదైన గౌరవం.. చెట్ల ముకుందాపురంలో ఘనంగా సన్మానం!

పెన్ పహాడ్, మార్చి 16( విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, సోమవారం మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో ఒక అద్భుతమైన కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికులను గ్రామ సర్పంచ్ పొనుగోటి నరేందర్,గ్రామ పాలకమండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ.. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. వారి సేవలను గుర్తించి గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. కార్మికులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించిన తీరు స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సన్మానంతో పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ బాధ్యతను మరింత ఉత్సాహంతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ కొండమీది భవాని, కృష్ణ, సంధ్య, సైదులు, గ్రామ పెద్దలు మిర్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సిందే..!

జహీరాబాద్ మార్చ్ 16 (విజన్ఆంధ్ర): ఝరాసంగం మండలం గంగాపూర్ గ్రామంలో రేషన్ దుకాణం లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంచాయతీగా ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గంగాపూర్ గ్రామ ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవడానికి పక్కన ఉన్న కొల్లూరు, టేకూర్, ధర్మపూర్ గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు రేషన్ కోసం దూరం వెళ్లడం కష్టంగా మారిందని చెప్పారు. గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో ప్రతి నెలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గంగాపూర్ గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

# హుస్నాబాద్ బస్టాండ్ లో దొంగల హల్ చల్

## ఎయిమ్స్ విద్యార్థి సెల్ ఫోన్ దొంగిలించిన దొంగలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 16 : నియోజకవర్గ కేంద్రముగా చుట్టూ వందగ్రామాలకు కేంద్రంగా నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉ ండే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ లో దొంగలు సెల్ ఫోన్లు పరుసులు కొట్టేస్తూ హల్ చల్ సృష్టిస్తున్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ బస్టాండ్ లో దొంగల బెడద ఎక్కువైందని ప్రయాణికులు ఆదర బాదరగా బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు దొంగలు జేబులు కొట్టేస్తున్నారని,పరుసులు సెల్ ఫోన్ లు దొంగతనం చేస్తున్నారని ప్రయాణికులు గత కొద్ది రోజులుగా వాపోతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ లో ఎక్కడ సీసీ కెమెరాలు లేకపోవడం పోలీసుల, ఆర్టీసీ అధికారుల నిఘా లేకపోవడంతో దొంగలు సులభంగా దొంగతనం చేస్తున్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణానికి చెందిన సాయితేజ ఏయిమ్స్ విద్యార్థి జనగాం బస్సు ఎక్కే క్రమంలో విలువైన సెల్ ఫోన్ ప్రయాణికుల మాదిరిగా వచ్చి దొంగతనం చేశారని బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హుస్నాబాద్ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని దొంగల భారీ నుండి విలువైన వస్తువులను కాపాడాలని స్థానికులు,ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

# మానవత్వం చాటుకున్న సర్పంచ్ ఉప సర్పంచులు

మల్హర్, మార్చి 16 విజన్ ఆంధ్ర భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో శ్రీరాముల శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందగ సోమవారం జరిగిన అంత్యక్రియలలో తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు పాల్గొని పాడే మోసి మానవత్వం చాటుకున్నారు. ఈ అంత్యక్రియల్లో వారితో పాటు మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# కొంపల్లి ప్రజావాణిలో 7 వినతులు

## - సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డీసీ ఆదేశాలు

కొంపల్లి, మార్చి 16 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో పలు వినతులు అందాయి. సోమవారం సిఎంసీ కొంపల్లి సర్కిల్––56 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 7 వినతి పత్రాలు అధికారులకు అందాయి. ప్రజలు ప్రధానంగా ఆస్తి పన్ను వర్గీకరణ మార్పు, కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ నిర్మాణాలు వంటి సమస్యలపై ఫిర్యాదులు సమర్పించారు. సూరారం సుందర్ నగర్ కాలనీలో మట్టి రోడ్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరారు. సాయిబాబా నగర్ కాలనీలో ప్రభుత్వ నీటి బోరు నుండి అక్రమంగా కనెక్షన్ తీసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మరో వినతి అందింది. ఇక సూరారం ప్రాంతంలో రోడ్డుపై అక్రమంగా కట్టలు నిర్మించడం, ఎదురింటి వద్ద చెత్త వేయడం వంటి సమస్యలపై కూడా ప్రజలు ఫిర్యాదు చేశారు. అలాగే సుభాష్ నగర్, స్టీల్ సిటీ ప్రాంతాల్లో తెలంగాణ హైకోర్టు ఆదేశాలను పాటించకుండా



కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి స్వీకరించిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిపై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# గ్యాస్ ధరలను తగ్గించాలి

## – తాండూర్ లో సిపిఐ రాస్తారోకో

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 18 విజన్ ఆంధ్ర : గ్యాస్ ధరల పెంపును వెంటనే తగ్గించాలని, ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయెల్ యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

భగత్ సింగ్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరిన సిపిఐ నాయకులు ఐబి చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొండు బానేశ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60 పెంచడం వల్ల సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్, పట్టి శంకర్, దాసరి లక్ష్మి, కొండు సాయికుమార్, కుర్సింగ తిరుపతి, కోడి పాక భాస్కర్, కరవేన కళావతి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో పారిశుధ్యానికి ప్రాధాన్యం

## గాజులరామారం సర్కిల్‌లో పబ్లిక్ టాయిలెట్ల శుభ్రత చర్యలు

## - షాపూర్‌నగర్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కుత్బుల్లాపూర్, మార్చి 16 ( విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం సోమవారం నిర్వహించిన 11వ రోజు కార్యకలాపాలలో భాగంగా పారిశుధ్య సిబ్బంది పబ్లిక్ టాయిలెట్లలో విస్తృతంగా శుభ్రపరిచే, నిర్వహణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా షాపూర్‌నగర్‌లో ఉన్న ఫంక్షనల్ పబ్లిక్ టాయిలెట్‌ను పారిశుధ్య సిబ్బంది పూర్తిగా శుభ్రపరిచారు. టాయిలెట్ ప్రాంగణం, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రజలు



వినియోగించే ఈ సౌకర్యాలు పరిశుభ్రంగా ఉండటం ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. అదనంగా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు టాయిలెట్ పరిసరాల్లో రంగోలి గీసి ఆకర్షణీయంగా అలంకరించారు. పరిసరాల అందాన్ని పెంచడంతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పారిశుధ్య విభాగం అధికారులు పేర్కొన్నారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి రోజు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## బెల్లంపల్లిలో అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో సోమవారం అమ్మ ఒడి ఎన్‌జీఓ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీ.శే. కర్రే రాజు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య కర్రే జ్యోతి, కుమారుడు కర్రే వశిష్ఠ, బంధువు గొల్ల రాజేందర్ సహకారంతో సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల సువర్ణ, సిద్ధమల్ల రఘు, భరత్ రుషి, ఎం.డి యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న మండల నాయకులు



నడిగూడెం మార్చ్ 16(విజన్ ఆంధ్ర): పెదింటి ఆడపడుచులను ఆదుకోటమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకట రెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ లు అన్నారు. కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలానికి చెందిన కళ్యాణ్ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను 30 మంది లబ్ధిదారులకు అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, బృందావనపురం,చాకిరాల, వల్లాపురం ఎక్లాస్క ఖాన్ పేట, ఎక్లాస్ ఖాన్ పేట తండా సర్పంచులు కంభంపాటి సరిత, చిర్ర రమ్య నాగేందర్, కేశగాని సరిత లక్ష్మణ్, నరసింహారావు, ధారావత్ వరలక్ష్మి వెంకట నారాయణ,నాయకులు పల్లా వెంకటరెడ్డి,పాతకోట్ల నాగేశ్వరరావు,కాసాని శివలింగం,బాణాల నాగరాజు,భారీ వెంకన్న,సైదా నాయక్,వీరబాబు అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం హామీలను తక్షణమే అమలు చేయాలి

### - తహశీల్దార్ జ్యోత్స్న కు వినతిపత్రం



బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 16 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాండూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, నిరుద్యోగ భృతి అందించడం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు పెంచడం, కళ్యాణ లక్ష్మి పథకం అమలు, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు. రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. మండలంలో ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదని, వారి దరఖాస్తులను వెంటనే ఆమోదించి పెన్షన్లు అందించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అనేక ప్రభుత్వ పథకాల కోసం ఈ ధృవీకరణ పత్రాలు అవసరమవుతున్నందున నిర్ణీత సమయంలో వాటిని జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలని కోరారు. అలాగే మండలానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించాలని, బుధవారం సంతలో ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భరత్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, సీనియర్ నాయకులు పుల్గం తిరుపతి, చీలువేరు శేషగిరి, కోమండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు

### –జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్లలో ఫిర్యాదుల స్వీకరణ

### -మొత్తం 9 దరఖాస్తులు స్వీకరించిన అధికారులు - సంబంధిత విభాగాలకు పంపించి చర్యలు తీసుకుంటామని హామీ




కుత్బుల్లాపూర్, మార్చి 16 (విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సోమవారం జీడిమెట్ల సర్కిల్–55, గాజులరామారం సర్కిళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

జీడిమెట్ల సర్కిల్–55లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5 దరఖాస్తులు అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 2, ఇంజినీరింగ్ విభాగానికి 2, యూబీడీ విభాగానికి 1 దరఖాస్తు వచ్చాయి. అలాగే గాజులరామారం సర్కిల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 4 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో ఇంజినీరింగ్ విభాగానికి 2, టౌన్ ప్లానింగ్‌కు 1, ఎలక్ట్రికల్ విభాగానికి 1 ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా అధికారులు ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల ముందుంచే అవకాశం కల్పించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నిబంధనలు పక్కనబెట్టి వైన్ షాపు

## ప్రజావాణిలో కాలనీవాసుల ఆందోళన

### పాఠశాలలు, ఆలయాల సమీపంలో ప్రారంభమైన మద్యం దుకాణం

### – చర్యలు తీసుకోకపోతే వంటావార్పుతో నిరసనకు సిద్ధమని వెన్నెలగడ్డ నివాసితుల హెచ్చరిక



కుత్బుల్లాపూర్, మార్చి 16 (విజన్ ఆంధ్ర): నిబంధనలు పక్కనబెట్టి నివాస ప్రాంతంలో వైన్ షాపు ప్రారంభించారని ఆరోపిస్తూ వెన్నెలగడ్డ కాలనీ నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు జోనల్ కమిషనర్‌కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. మేరకు సుచిత్ర -- కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిపై పార్కింగ్ సదుపాయం లేకుండానే వైన్ షాపు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వెన్నెలగడ్డ నివాస ప్రాంతంలో ఉన్న ఈ దుకాణానికి సమీపంలో పాఠశాలలు, ఆలయాలు ఉన్నాయని వారు తెలిపారు. ప్రతిపాదిత స్థలానికి సుమారు 100 మీటర్ల పరిధిలో ప్రైవేట్ పాఠశాల, ఆలయం ఉండగా, దాదాపు 150 మీటర్ల దూరంలో ప్రభుత్వ పాఠశాల కూడా ఉన్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల కుటుంబాలు, విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వాణిజ్య సముదాయం నిర్మాణానికి అవసరమైన మున్సిపల్ అనుమతులు, విద్యుత్ శాఖ క్లియరెన్స్, ట్రాఫిక్ శాఖ నుంచి పార్కింగ్‌కు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే షెడ్డు నిర్మాణం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఆ వైన్ షాపు ప్రారంభమై మూడు రోజులు కావడంతో కాలనీలో ఆందోళన మరింత పెరిగింది. సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం వాహన రద్దీతో కిక్కిరిసిపోతుంటుందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డుపై పార్కింగ్ సదుపాయం లేకుండా వైన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాల బస్సులు, సాధా రణ వాహ నాల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రమాదాల అవకాశమూ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, కుత్బుల్లాపూర్ జోన్ మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదులు చేసినట్లు కాలనీవాసులు తెలిపారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో మళ్లీ వినతి పత్రం అందజేశామని చెప్పారు. అదేవిధంగా సోమవారం జోనల్ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేయగా, నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు వద్దకు స్వయంగా వచ్చి పరిశీలిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు వెన్నెలగడ్డ కాలనీ ప్రెసిడెంట్ అమన్ రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, సమస్యపై అధికారులు చర్యలు తీసుకోకపోతే కాలనీలో నివసిస్తున్న సుమారు 80 కుటుంబాలు కలిసి సంబంధిత కార్యాలయం ఎదుట వంటావార్పు నిర్వహిస్తూ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని వెంటనే వైన్ షాపును తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. వైన్ షాపు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సమస్యపై అధికారులు తక్షణమే స్పందించకపోతే న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని స్థానికులు స్పష్టం చేశారు.

## రాకాసిపేట్ ఆరోగ్య కేంద్రంలో 366మందికి వైద్య పరీక్షలు...



బోధన్, మార్చి 16 (విజన్ ఆంధ్ర): బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో 366 మందివైద్య పరీక్షలు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో జిల్లా ఉప వైద్యాధికారిణి సమత, ఆర్థోపెడిక్ వైద్యులు అంబిక, గైనికాలాజిస్ట్ హేమలత, జనరల్ ఫిజీషియన్ లక్ష్మి, పీడియాట్రిక్ అమిత, ఆప్తాల్మిక్ సంకీర్తన,డెంటల్ వినూత్న స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య పరీక్షలు, అవసరమైన వారికి రక్త పరీక్షలు చేశారు. వ్యాధిని బట్టి రోగులకు ఉచితంగా మందులను అందించిన్నట్లు ఆసుపత్రి వైద్యులు విఠల్ రాజు సోలంకి తెలిపారు.

## రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న కౌన్సిలర్ దూత మల్లేష్



చేవెళ్ల,మార్చి 16 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు మొండివాగు గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ దూత మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఇఫ్తార్ విందు స్థానికుల మధ్య ఐక్యతను పెంపొందించే వేదికగా మారిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సజీద్, దాదే సాబ్, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఈద్గాలో మున్సిపల్ చైర్మన్ పర్యవేక్షణ

### - రంజాన్ ఏర్పాట్లపై కీలక ఆదేశాలు



జహీరాబాద్ మార్చి 16 (విజన్ఆంధ్ర): పవిత్ర రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) సమీపిస్తున్న నేపథ్యంలో జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన ఈద్గా వద్ద మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సోమవారం జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్ స్థానిక కౌన్సిలర్లు, సీనియర్ నాయకులతో కలిసి ఈద్గాను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పండుగ రోజున వేలాది మంది ముస్లిం సోదరులు నమాజ్ కోసం తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈద్గా ఆవరణలోని సౌకర్యాలను స్వయంగా పరిశీలించిన చైర్మన్, పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నమాజ్ సమయానికి మంచినీరు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు దిశానిర్దేశం చేశారు. పండుగ ఏర్పాట్లలో ఈద్గా కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకుని సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... పట్టణంలోని ముస్లిం సోదరులు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలన్నదే తమ లక్ష్యమని, మున్సిపాలిటీ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, ఈద్గా కమిటీ సభ్యులు, ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీలతో పేదరైతుల నడ్డి విరుస్తున్న పాన్ బ్రోకర్లు




స్టేషన్ ఘన్పూర్, మార్చి 16, (విజన్ ఆంధ్ర) : అమాయక రైతులను అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్న పాన్ బ్రోకర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు అక్కనపల్లి నర్సింహులు, గద్ద కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన నర్సింహులు, కుమార్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డివిజన్ కేంద్రంలో విలేకరులతో నర్సింహులు మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని ఓం గణేష్ మార్వాడి షాపు యజమాని అమాయకులను ఆసరా చేసుకుని వడ్డీమీద వడ్డీలు బారువడ్డీ, చక్రవడ్డీ వసూలు చేస్తూ పేదప్రజలను నడ్డి విరుస్తున్నారని అన్నారు. మాయొక్క వ్యవసాయ పెట్టుబడుల కోసం డివిజన్ కేంద్రంలోని ఓం గణేష్ మార్వాడి షాపులో 17 మే 2022 న 30 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి ఒక లక్ష రూపాయల అప్పు తీసుకున్నామని అన్నారు. ఒక సంవత్సరం తరువాత అప్పు తాలూకు డబ్బులు చెల్లించాలని వెళ్లగా ఐదుశాతం వడ్డీ చెల్లించి నీబంగారం తీసుకపో లేదంటే దిక్కున్నచోట చెప్పుకోమని నానా బూతులు తిట్టారని అన్నారు. మరల కొద్ది రోజుల తర్వాత వెళ్ళి అడిగితే వడ్డీల మీద వడ్డీలు వేసి మొత్తం 4,50,000 అక్షరాల నాలుగు లక్షల యాభైవేల రూపాయలు చెల్లిస్తే నీ బంగారం ఇస్తా అని చెప్పినట్లు ఆవేవ్యక్తం చేశారు. గద్ద కుమార్ మాట్లాడుతూ నాయొక్క అవసర నిమిత్తం 10 ఏప్రిల్ 2024 న 5 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి 12000 వేలు, 4 జనవరి 2025 న 11300 మిత్తి 2శాతం చొప్పున అప్పు తీసుకున్నామని అన్నారు. 20 ఫిబ్రవరి 2026 న డబ్బులు చెల్లించేందు కు వెళ్లగా అసలుకు 6శాతం వడ్డీ చెల్లించి బంగారం తీసుకెళ్లాలని తెలిపారని అన్నారు. ఈ విషయమై ఓం గణేష్ యజమానిని నిలదీయగా వారు, వారిద్దరు కుమారులు ఇష్టం వచ్చినట్టు నానా బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద రైతు కుటుంబాల దగ్గర వడ్డీ వసూలు చేస్తూ చక్రవడ్డీ వసూలు చేస్తున్న ఓం గణేష్ పాన్ బ్రోకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించినట్లు తెలిపారు. మానవ దృక్పథంతో రైతులకు అన్యాయం జరగకుండా షాపులు సీజ్ చేసి మా బంగారాన్ని మాకు ఇప్పించగలరని సభందిత అధికారులను కోరారు. రైతులకు సరైన న్యాయం జరగకపోతే పెద్దఎత్తున ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి

### - యుద్ధోన్మాదానికి చెక్ పెట్టాలి: సీపీఐ ఆందోళన

### జగద్గిరిగుట్ట అవుట్పోస్ట్ వద్ద ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన

### - సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ డిమాండ్



జగద్గిరిగుట్ట, మార్చి 16 (విజన్ ఆంధ్ర): అంతర్జాతీయ యుద్ధాల ప్రభావంతో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని, ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్ట అవుట్పోస్ట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖాళీ గ్యాస్ సిలిండర్లను ప్రదర్శిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలపై ఆధిపత్యం సాధించాలని అమెరికా ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేపడుతున్న యుద్ధోన్మాద విధానాలను ప్రపంచ ప్రజలు ఖండిస్తున్నారని తెలిపారు. ప్రపంచ శాంతి కోసం వివిధ దేశాల్లో ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. యుద్ధాల కారణంగా గ్యాస్ సిలిండర్ల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని పేర్కొన్నారు. వెంటనే ఈ ధరలను తగ్గించడంతో పాటు గ్యాస్ సరఫరాలో జరుగుతున్న ఆలస్యాన్ని నివారించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గ్యాస్ బుక్ చేసిన వెంటనే వినియోగదారులకు సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది అమెరికా--ఇజ్రాయిల్--ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలతో మనకు సంబంధం లేదని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అయితే యుద్ధం ఎక్కడ జరిగినా చివరికి నష్టపోయేది పేద, మధ్యతరగతి ప్రజలేనని ఉమామహేష్ పేర్కొన్నారు. వెంటనే యుద్ధాలను నిలిపివేసి ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని కోరారు. ప్రభుత్వాలు గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలేదని చెబుతున్నప్పటికీ, వాస్తవంగా వినియోగదారులకు బుకింగ్ కూడా సరిగా కావడం లేదని ఆయన ఆరోపించారు. ఒకవేళ బుకింగ్ అయినా సిలిండర్పై రూ.100 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధులు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలను అరికట్టకపోతే ప్రజలు తీవ్రంగా స్పందిస్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, మండల కోశాధికారి సదానంద్, శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సభ్యులు ఇమామ్, రవి, సామెల్, కొండయ్య, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## బజార్, పశువుల సంత వేలం నిర్వహణ

దౌల్తాబాద్, మార్చ్ 16(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో సోమవారం థై బజార్ మరియు పశువుల సంత వేలం గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల సంతకు సంబంధించిన వేలంపాటలో అబ్బగౌని స్వామిగౌడ్ పాల్గొని రూ.1,80,000కు వేలంపాట దక్కించుకున్నారు. పశువుల సంతకు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధర రూ.1,79,550గా ఉండగా, దానికంటే ఎక్కువ మొత్తానికి ఆయన వేలం పొందడం జరిగింది. ఇక కూరగాయల మార్కెట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధర రూ.4,05,700గా ఉండగా, వేలంపాటలో రూ.3,12,000 మాత్రమే రావడంతో ఆ వేలాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కూరగాయల మార్కెట్ వేలంపాటను ఈ నెల 18-03-2026న మళ్లీ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ముంపు తప్పించి విముక్తి కల్పించండి

### -ఎర్రవల్లిలో 105వ రోజుకు చేరిన దీక్షలు

చారకొండ,మార్చి16(విజన్ ఆంధ్ర )డిండి-నార్లాపూర్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చారకొండ మండలంలోని గోకారం వద్ద చేపటనున్న రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించాలని,ఎర్రవల్లి,ఎర్రవల్లితండా ముంపుకు గురి కాకుండా చూడాలని దీక్షలు చేపట్టి సోమవారనికి105 రోజులు కావస్తుంది అయినా ప్రభుత్వం నిర్వాసితులపై నిర్లక్ష్యం వ్యవహారిస్తుందని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు డిండి ఎత్తిపోతలను వ్యతిరేకించి,
నేడు అధికారంలోకి రాగానే ఎందుకు మౌనంగా ఉన్నారు.మీ రాజకీయ స్వార్థంలో ఆగమోతున్న ఎర్రవల్లి. ప్రభుత్వం త్వరగా స్పందించి మాకు న్యాయం చేయాలి.లేదంటే తర్వాత జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి అని ఎర్రవల్లి,ఎర్రవల్లితండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో నిర్వాసితులు,మహిళలు పాల్గొన్నారు.

## రీజనల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని చేస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 16 మార్చి : రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంలో భూమిని కోల్పోతున్న బాధిత రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి తెలిపారు.సోమవారం గజ్వేల్సమీకృతకార్యాలయ సముదాయం లోని మీటింగ్ హాల్ లో రీజనల్ రింగ్ రోడ్డు వలన భూమి కోల్పోతున్న జగదేవ్ పూర్ మండలం చెబర్తి, అల్రాజీపేట, పిర్లపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులతో ఆర్బిటరేషన్ ప్రక్రియ గూర్చి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
జిల్లాలోనిగజ్వేల్నియోజకవర్గం గుండా రీజనల్ రింగ్ రోడ్డు వెళున్నందున ఈ ప్రాంత అభివృద్ధి కోసం భూమిని ఇవ్వడానికి ఒప్పుకోవడం శుభపరిణామం.మీప్రజావసరాల కోసం భూమిని త్యాగం చేస్తున్న మీకు ప్రభుత్వ తరపున దక్కాల్సిన నష్టపరిహారం త్వరగాఅందేలాచూస్తామని భూమిని త్వరగా అందించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం అందరికీ ఆమోద యోగ్యమైన పరిహారం అందిస్తానని హామీ ఇచ్చారు.



# ఎన్నికల మందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

### తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు -బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్



గంభీరావుపేట మార్చి 16 (విజన్ ఆంధ్ర):భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సోమవారం రోజున గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంలో వైఫల్యం చెంద్ది ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కార్యదర్శిలు దుర్గేష్ యాదవ్ రాజు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ ఆంజనేయులు దేవయ్య కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ దేవరాజు రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లం రాజు తిరుపతి ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ శివ చంద్రం యాదవ్ తిరుపతి నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కాలనీలో వివో భవన నిర్మాణంపై అభ్యంతరం... తహసీల్దార్‌కు వినతిపత్రం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని కేసీఆర్ కాలనీ వాసులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వ హయాంలో తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసి, మూడు సంవత్సరాలుగా అందులోనే నివాసం ఉంటున్నామని వారు తెలిపారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని కాలనీ ప్రజలు బతుకమ్మ పండుగలు జరుపుకోవడానికి, శుభకార్యాలు నిర్వహించుకోవడానికి, అలాగే ఎవరైనా మరణించినప్పుడు సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగించుకుంటూ వస్తున్నామని చెప్పారు. అయితే ప్రస్తుతం ఆ ఖాళీ స్థలంలో వివో భవన నిర్మాణం చేపట్టేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే అదే ప్రాంగణంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించబడిందని, మిగిలిన స్థలాన్ని కాలనీ ప్రజల అవసరాలకు ఉపయోగించుకోవచ్చని అప్పటి సర్పంచ్ హామీ ఇచ్చారని తెలిపారు. అందువల్ల కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివో భవన నిర్మాణాన్ని మరో అనుకూలమైన ప్రదేశంలో చేపట్టాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెందిన సుమారు 24 కుటుంబాల సభ్యులు పాల్గొని తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# విట్టోలి తాండ అభివృద్ధికి సహకరించాలి -మాజీ ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

ముధోల్:16మార్చ్:విజన్ ఆంధ్ర: ముధోల్ మండలంలోని విట్టోలి తాండ గ్రామాభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డిని సర్పంచ్ కాంతారావు, తాండ వాసులు కోరారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా సర్పంచ్, తాండవాసులు కలిశారు. విట్టోలి తండా కు నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్, వివో బిల్డింగ్, అంగన్వాడి కొత్త భవనం, ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రాజు తాండ లో హనుమాన్ దేవాలయం కొరకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే కు విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి త్వరలో ప్రొసీడింగ్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తాండావాసులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టోలి తాండ వాసులు తదితరులు ఉన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభం

### -వేసవిలో ప్రయాణికులకు చల్లని సేవలు అందించే కార్యక్రమం

### -పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రారంభం

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 16 మార్చి 2026 :ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ప్రయాణికుల ప్రాంగణం వద్ద అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిశెట్టి రాము, గంప వెంకటేష్, గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు, సూర్యప్రకాష్ రావు, భావండ్ల మధు, మనోహర్ రెడ్డి, దారమోని గణేష్, పూరి రమేష్, సుశీల, ఈశ్వరయ్య, వెంకటయ్య, వెంకటేష్, పోల నరేష్, శివ, కల్మిచర్ల రాఘవేందర్, పోల విజయకుమార్, దాచేపల్లి తిరుపతయ్య, దాచేపల్లి మనోహర్, బాదం గణేష్, నరసింహ, గంప శ్రీనివాసులు తదితరులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కల్వకుర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

చిలుకూరు మార్చి 16 :( విజన్ ఆంధ్ర ) : చిలుకూరు మండల వ్యాప్తంగా 36 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ల చెక్కులను మండల తహసిల్దార్ కార్యాలయంలో చిలుకూరు మండల తహసీల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గీత వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షులు గన్నా లక్ష్మయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.



### పుల్కల్ మండలం గొంగులూర్‌లో 10 లక్షలతో సిసి

# రోడ్డు పనులు ప్రారంభం..

### -ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారం

చౌటకూర్ మార్చి 16( విజన్ ఆంధ్ర) :-పుల్కల్ మండలం పరిధిలో గొంగులూర్ గ్రామంలో దామోదర్ రాజనర్సింహ ఆరోగ్య శాఖామంత్రి సహకారంతో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు అభివృద్ధి కార్యక్రమం ఈరోజు ప్రారంభించబడింది. గ్రామంలో రవాణా సౌలభ్యం మెరుగుపడటానికి ఈ పనులు కీలకమైనవిగా మారాయి. స్థానిక నాయకులు, గ్రామస్థులు ఈ చర్యను స్వాగతించారు.గ్రామ సర్పంచ్ యాదగిరి ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ, "మంత్రి గారి సహకారంతో ఈ సిసి రోడ్డు పనులు చేపట్టాం. గ్రామీణ ప్రాంతంలో రోడ్ల సమస్యలు పరిష్కరమవుతాయి. వ్యవసాయులు, విద్యార్థులు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకాంత్, రామక్రిష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, వివిధ వార్డు నెంబర్ల ప్రతినిధులు, పలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

కాగజ్ నగర్ మార్చ్ 16(విజన్ ఆంధ్ర) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హెట్టి గ్రామం లో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలో ప్రధాన విధుల గుండా కాషాయ జెండా తో ఊరేగింపు గా వెళ్లి విగ్రహాని ఆవిష్కరించారు. అనంతరం అలుపెరుగని పోరాటం చేసి హిందూ బంధువులకు స్వాతంత్రం తెచ్చిన పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మరాఠ మహా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గార్గే, రాష్ట్ర యువ అధ్యక్షుడు బాజీరావ్ బోస్లె, అరె సంఘం జిల్లా అధ్యక్షులు జైరాం, జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కౌటాల మండల అధ్యక్షులు వసంత్ రావ్, దత్తు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు సమాజానికి ఆదర్శం

### - ఎంపీ రఘునందన్ రావు

ములుగు, 15 మార్చి 2026 -- విజన్ ఆంధ్ర : లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గజ్వేల్‌లో ఆదివారం జరిగిన లయన్స్ క్లబ్ రీజియన్ మీట్ "సుమాంజలి" కార్యక్రమం లయన్ సంజయ్ గుప్తా, లయన్ సుమలత దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన సభ్యులను సత్కరించారు.

ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, అమర్నాథ్ రావు, ప్రకాష్ రావు, సూర్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్కాపూర్‌లో దేవస్థానం భూములకు బోర్డులు ఏర్పాటు

చేవెళ్ల,మార్చి 16 (విజన్ ఆంధ్ర): శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చేవెళ్లకు చెందిన మల్కాపూర్ గ్రామంలోని భూములపై అధికారుల సమక్షంలో బోర్డులు ఏర్పాటు చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులో ఉన్న దేవస్థానం భూములు సర్వే నెంబర్లు 10 నుంచి 29, 31, 33, 127, 140, 141, 230 నుంచి 238, 273 నుంచి 275, 366 మొత్తం 77 ఎకరాలు 30 గుంటలు ఉన్నాయి. ఈ భూములకు సంబంధించి హైకోర్టు డబ్ల్యూ పి నంబర్. 9786/2007 కేసులో 23-12-2025న ఇచ్చిన తీర్పు, దేవాదాయ శాఖ ఉప కమిషనర్, హైదరాబాద్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సోమవారం ఈ భూముల వద్ద దేవస్థానం ఆస్తి అని సూచిస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ ఎ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో, దేవాలయం ఈఓటి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవస్థానం ఆస్తి వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను ఎవరైనా తొలగించినా లేదా తొలగించే ప్రయత్నం చేసినా చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన



చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మోహన్ రెడ్డి, వివిధ దేవాలయాల కార్యనిర్వహణ అధికారులు, దేవాలయం ధర్మకర్తలు, వామనాచార్యులు, పూజారులు అనంతాచార్యులు, శ్రీపాథ్, చేవెళ్ల సి.ఐ. భూపాల్ శ్రీధర్, ఎస్.ఐ, పోలీసు సిబ్బంది, చేవెళ్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్, డి.ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కూకట్ పల్లిలో బీజేపీ ధర్నా

### ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆగ్రహం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 16: రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి ఎం.ఆర్.ఓ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో హామీలు ఇచ్చినా ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్కదానిని కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా మిగిలి ఉన్న 999 రోజులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను



నెరవేర్చకుండా కాలక్షేపం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజల పద్మయ్య, కెపిహెచ్బి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ ఈద్గా వద్ద ఇఫ్తార్ విందు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 16: రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. ఈ పవిత్ర నెలలో ముస్లింలు నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా--జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని ఆకాంక్షించారు.

రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షల ద్వారా మంచి తనం, సంస్కారం అలవడుతాయని, రంజాన్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.



పేద ముస్లిం కుటుంబాలు కూడా ఎటువంటి లోటు లేకుండా పండుగను సంతోషంగా జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులు, ఈద్గాల అభివృద్ధి, మరమ్మతులకు నిధులు కేటాయించడంతో పాటు పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కుల, మత, జాతి భేదాలు లేకుండా తెలంగాణ సమాజం అంతా ఒకటేనని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల ప్రవేశాల కోసం మండల స్థాయి ఎంపికలు

**- ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

కుకునూరుపల్లి, మార్చి 16,విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాఠ శాల ప్రవేశాల కోసం ఈ నెల 17న కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు. ఎంపికలో పాల్గొనే విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫామ్, బోన ఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, లాస్ట్ ఇయర్ ప్రోగ్రెస్ రిపోర్ట్, బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు-5, కుల ధ్రువీకరణ పత్రం, తీసుకురావాలని తెలిపారు. ఎంపిక విధానం ఎత్తు, బరువు, ఫ్లెక్సి బిలిటీ, వర్టికల్ జంప్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్, షటిల్ రన్, 800 మీటర్ల పరుగు వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ గల వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

# స్వామి వారి కళ్యాణం కడు రమణీయం

**-అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం**

వెంకటాపురం (నూగూరు )మార్చి 04 (విజన్ ఆంధ్ర ) : అనువంశిక ధర్మకర్త,చైర్మన్ శ్రీ శ్రీ రాజా రాఘవ రాజు అభిలాష వర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామివారితిరుకళ్యాణ మహోత్సవం బుధవారం నిర్వహించారు.ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి శ్రీ అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణం కమనీయం ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల నుండే కాకుండా తెలంగాణ రాజధాని, ఛత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ , మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కళ్యాణణి తిలకించారు.ఫిబ్రవరి 28 ద్వాదశి అధ్యయనోత్సము నుండి మొదలై మార్చి 09 షష్టి వసంతోత్సవం తో తిరు కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్ళు, మంచినీటి సౌకర్యం కల్పించారు.గత సంవత్సరం కంటే ఈసంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు అని ధర్మకర్త చైర్మన్ శ్రీ శ్రీ రాజా రాఘవ రాజు అభిలాష వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ.శాఖ కార్యనిర్వహణాధికారి మహేష్, సిబ్బంది అజయ్, కవిత ,పుర ప్రముఖులు , భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కోనాపూర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు పట్టాలు త్వరలోనే

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ

దౌల్తాబాద్,మార్చి 4(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులకు త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేయనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి కలిసి కోనాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి, జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని వివరించారు. లబ్ధిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా పట్టాల మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతికు ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఉపాధి హామీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయాలని నాయకులు కోరగా, ఆ ప్రతిపాదనను కూడా పరిశీలించి మంజూరు చేయడానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇఫ్తార్ విందు -రామ సుబ్బారెడ్డి

అనంతపురం టౌన్ మార్చి 16 (విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ముస్లిం మైనార్టీలకు పెద్ద ఎత్తున నగరంలోని సాయి నగర్ చివర్లో ఉన్న అంబేద్కర్ భవన్ లో ప్రభుత్వ తరపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# నర్మల అంగన్వాడి సెంటర్లో సామూహిక శ్రీమంతాలు అన్న ప్రసన కార్యక్రమం



గంభీ రావు పేట మార్చి 16 ( విజన్ ఆంధ్ర ) గంభీ రావుపేట మండలం నర్మాల గ్రామపంచాయితీలో గల మూడు అంగన్వాడి సెంటర్ల లో గల 20 మంది గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు మరియు 10 మంది చిన్నారులకు గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన, అన్నప్రాసన కార్యక్రమం సోమవారం రోజున గ్రామంలో గల్లరైతు వేదికలో నిర్వహించారు. ఇట్టి కాత్యాక్రమంలో సిడిపిఓ ఉమారాణి, మాట్లాడుతూ,గర్భవతులు పోషకాహారం అకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు తినాలని, మనసికంగా ప్రశాంతంగా ఉండాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి. రేణుక, , కార్యదర్శి రీతు, ఏఎన్ఎం హేమలత,, భారతి, వార్డు మెంబర్లు జ్యోతి, శిరీష, ఉప సర్పంచ్ సుదర్శన్ . తల్లులు అంగన్ వాడి టీచర్లు అంజలి, పద్మ, మరియు ఆయాలు పాల్గొన్నారు.

# 6 వారాలైన బిల్లులు చెల్లించకుంటే జీవనం ఎలా ?

**- వెంటనే 6 వారాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**-సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య**

**-చౌదర్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సందర్శన**

ఇబ్రహీంపట్నం, మార్చి 16 (విజన్ ఆంధ్ర ) : 6 వారాలైన ఉపాధి హామీ బిల్లులు చెల్లించకుంటే కూలీలు ఎలా బ్రతికేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం యాచారం మండలం చౌదర్పల్లి గ్రామంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందన్నారు. గత ఆరు వారాలుగా బిల్లులు చెల్లించకుంటే పేద ప్రజలకు జీవనం ఎలా అని ప్రశ్నించారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలు నేటికీ డబ్బులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, టెంట్, మెడికల్ కిట్టు, తదితర



వసతులు కల్పించాలన్నారు. 23 న ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర ఉంటుందని తెలిపారు. కావున పాదయాత్రలో ఉపాధి కూలీలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పెండింగ్ ఉపాధి బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాములు, కూలీలు బీరప్ప, యాదయ్య, కృష్ణ, మంజుల, విజయలక్ష్మి, బుచ్చయ్య, పెద్దమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాన్న జ్ఞాపకాలు మరువలేము

**-ఫణీంద్ర హేమేంద్ర**

అనంతపురం టౌన్ మార్చి 16 (విజన్ ఆంధ్ర): మా తండ్రి గారైన క్రీ.శే. దగ్గుపాటి బసవ రాజేశ్వరరావు (నగరపాలక సంస్థ) చూపిన ప్రేమ ఆప్యాయత అనురాగాలను ధారాళంగా పంచి అనునిత్యం తన కుమారులు గొప్పగా ఎదగాలి ఫలించాలి ప్రయోజకులు కావాలని అనునిత్యం కష్టించి శ్రమించి మా నుంచి దూరమైన తన తండ్రి తీపి జ్ఞాపకాలను ఎప్పటికీ మరువలేమని ఆయన కుమారుడు దగ్గుపాటి ఫణీంద్ర చౌదరి దగ్గుపాటి హేమెంద్ర చౌదరి లు తీవ్ర భావోద్వేగాల మధ్య వారి తండ్రిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జేఎన్టీయూ సమీపంలోని వారి స్వగృహంలో క్రీ.శే. దగ్గుపాటి బసవ రాజేశ్వరరావు వైకుంఠ సమారాధనను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభిమానుల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం దగ్గుపాటి వెంకటరమణమ్మను ఆమె కుమారులు దగ్గుబాటి ఫణీంద్ర దగ్గుపాటి హేమేంద్ర చౌదరిలు భావోద్వేగా హృదయాలతో ఓదార్చి ధైర్యం చెప్పారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**-వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**

ఇబ్రహీంపట్నం, మార్చి 16 (విజన్ ఆంధ్ర ) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో



సంతోషంగా ఉందన్నారు. కప్పపహాడ్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి గీత రాములయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుతల సతీష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ బూడిద రాజిరెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## జింక వారి వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

వేములవాడ ఆర్ సి మార్చి 16 (విజన్ ఆంధ్ర) : వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన జింక శ్రీకాంత్, శ్రీధర్ సోదరి శ్రీలేఖ వివాహం ప్రశాంత్‌తో జరుగగా ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సంకేపల్లి సర్పంచ్ రెడ్డవేణి పరశరామ్, ఉప సర్పంచ్ శంకర్, చింతలఠాణ ఇంచార్జి సర్పంచ్ గోట్ల కుమార్, సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్, ఆర్ సి రావు, బండారి శ్రీనివాస్, మంత్రి రాజేశం, తిరుపతి నాయకులు మచ్చ బుచ్చయ్య, అనిల్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

ముధోల్:16మార్చ్ :విజన్ ఆంధ్ర : ఇటీవల దేగాం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన షాపూరి భూమన్న, ఎలుగందుల రాజు లు మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబాలను మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్ వేరువేరుగా పరామర్శించారు. దీంతో కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. కష్ట సమయంలోనే ధైర్యం గా ఉండాలని తెలియజేశారు. ఆయన వెంట బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లు లక్ష్మణ్, సత్యం, మాజీ ఎంపిటిసి పండరి, నాయకులు నారా గౌడ్ తో పాటు తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్రగాయాలు



ముధోల్:16మార్చ్:విజన్ ఆంధ్ర: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన బాసర -బైంసా జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని గన్నోర గ్రామానికి చెందిన పత్తి దేవన్న, అరవింద్ లు ద్విచక్ర వాహనంపై బైంసా వైపు వెళ్తుండగా భారత్ గ్యాస్ సమీపన మూలమలుపు ఉండడంతో ఒకేసారి ద్విచక్రవాహనం మళ్ళించడంతో కారు, ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో పత్తి దేవన్న, అరవింద్ లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులుని 108 అంబులెన్స్ కి సి సమాచారం అందజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బంది భీమ్ రావు, గోపి లు ప్రథమ చికిత్సలను చేసి బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు

పెన్ పహాడ్, మార్చి 16 ( విజన్ ఆంధ్ర) : భక్తిశ్రద్ధలకు, సోదరభావానికి రంజాన్ మాసం నిలువుటద్దమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షైక్ సయ్యద్ తన నివాసంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా తూముల సురేష్ రావు మాట్లాడుతూ.. "కులం, మతం ఏదైనా మనమంతా ఒక్కటే అన్న భావన ఇక్కడ కనిపిస్తోంది. షైక్ సయ్యద్ ప్రతి ఏటా ఇలా అందరినీ కలిపి విందు ఇవ్వడం అభినందనీయం. రంజాన్ ఉపవాస దీక్షలు క్రమశిక్షణను, తోటివారికి సహాయం చేయాలనే తత్వాన్ని నేర్పుతాయి" అని పేర్కొన్నారు.

అనంతరం ఎస్సై కాస్తాల గోపి కృష్ణ మాట్లాడుతూ.. "శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరి సహకారం ఎంతో అవసరం. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు" అని తెలిపారు. గ్రామ సర్పంచ్ వగ్గు రవి మాట్లాడుతూ షైక్ సయ్యద్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం మత పెద్దలు ఇమామ్ సాహెబ్, మొగల్ సబ్ తదితరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం విందులో అందరూ పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ నిరసన

### -తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

### -నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు డిమాండ్

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 16 మార్చి 2026 :పెంచిన వంట గ్యాస్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కల్వకుర్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ యుద్ధ పరిస్థితుల కారణంగా వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, గ్యాస్ సిలిండర్లు కూడా సులభంగా లభించడం లేదని అన్నారు. యుద్ధం పేరుతో నిత్యావసర వస్తువుల ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ధరలను అదుపులోకి తీసుకువచ్చి యుద్ధ పరిస్థితులను కూడా నియంత్రించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి దార దాసు, మండల నాయకులు నేరటి రాజు, వడ్డేమాన్ యేసు, శివుడు, వానరాశి శివ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి స్వేరో డివిజన్‌కు నూతన కమిటీ ఎన్నిక

### -అధ్యక్షుడిగా పోలే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రమేష్

### -ఏకగ్రీవంగా ఎంపికైన ఉపాధ్యక్షులు తురబ్, మల్లేష్

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 16 మార్చి 2026 : కల్వకుర్తి స్వేరో డివిజన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా పోలే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రమేష్‌ను ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఎమ్.డి. తురబ్ మరియు మల్లేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసి సమాజానికి సేవ చేసే దిశగా కొత్త కమిటీ పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ ఆరగంటి మల్లయ్య, జిల్లా అధ్యక్షుడు బండమీది కృష్ణ, కో-కన్వీనర్ గిద్ద విజయ్, కల్వకుర్తి డివిజన్ మాజీ అధ్యక్షుడు పట్టేపు కిషోర్, సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్, అశ్విన్, మల్లేష్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి మండల నూతన ఎస్సైగా పవన్ కుమార్



పెంట్లవెల్లి మార్చి 16 : (విజన్ ఆంధ్ర) : పెంట్లవెల్లి మండల నూతన ఎస్సైగా పవన్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన సిద్దాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహించి అనంతరం వనపర్తి వి ఆర్ లో ఉన్న పవన్ కుమార్ సోమవారం పెంట్లవెల్లి మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై రామన్ గౌడు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, లాండ్ ఆర్డర్ కు సమస్యలు లేకుండా మండల ప్రజలు ప్రజాప్రతినిధులు తనకు సహకరించాలని, శాంతియుతమైన వాతావరణంలో పెంట్లవెల్లి మండలాన్ని ఉంచే విధంగా కృషి చేస్తానని, పోలీస్ స్టేషన్ కు వస్తున్న ఫిర్యాదులపై న్యాయపరమైన సమస్యలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన తెలిపారు.

# అమరజీవి త్యాగం తెలుగువారికి స్వేచ్ఛా స్ఫూర్తి

### - పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

కడప, మార్చి16 : (విజన్ ఆంధ్ర) ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలితం ప్రతి తెలుగువారందరికీ స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు.

సోమవారం కలెక్టరేట్లోని సభాభవన్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సంస్మరణ సభ డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.అప్పట్లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, చివరికి జాతి కోసం ప్రాణాలర్పించిన మహనీయులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. అంతటి మహోన్నత, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ అమరజీవి త్యాగాన్ని ఈ రోజు తెలుగువారందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.


కార్మిక సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.మన దేశ స్వాతంత్ర్యం కోసం గతంలో ఎంతోమంది ప్రాణాలర్పించారన్నారు.




జాతి గౌరవం కోసం వారి జీవితాలను ఫణంగా పెట్టిన మహనీయుల సేవలను మననం చేసుకుంటూ, ఈ తరం సమాజానికి స్ఫూర్తిని ఇచ్చేటందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి సంస్మరణ సభలను నిర్వహించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు.

గురుకుల విద్యాలయాల జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం.ప్రత్యేక రాష్ట్రం కావాలని గాంధేయ మార్గంలో పోరాటం చేసి ప్రాణాలర్పించిన అమర జీవి త్యాగాన్ని ఈ తరం యువత ఆదర్శంగాతీసుకోవాలన్నారు. 1930 సంవత్సరంలో సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు.

దృఢ సంకల్పం, ఉన్నతాశయం, అకుంఠిత కార్యదీక్ష, నిబద్ధత, సమయ స్ఫూర్తి.వంటి అత్యున్నత విలువలకు అమరజీవి పొట్టి శ్రీరాములు నిలువెత్తు నిదర్శనం అన్నారు. విధినిర్వహణలో ప్రతి ఉద్యోగికి ఆయన అత్యున్నత విలువలు స్ఫూర్తిదాయకం అన్నారు.కార్యక్రమంలో ముందుగా.జ్యోతి ప్రజ్వలన, అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి డీఆర్వోతో పాటు పలువురుపూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు వక్తలు అమరజీవి త్యాగనిరతిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసిలు వెంకటేశ్వర్లు, రంగస్వామి, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, పలువురు సంఘ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం, మార్చి 17 - 2026



## రాష్ట్రంలో మహిళలకు..

# అధిక ప్రాధాన్యం ..

-ఎర్రబెల్లి స్వర్ణ

-తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతల స్వీకరణ

2లో



## ప్రజావాణి వినతులను త్వరితగతిన ..

# పరిష్కరించాలి..




-కలెక్టర్ సత్య శారద

-అధికారులను ఆదేశించిన కలెక్టర్

3లో

## యువతకు ఉపాధి ..

# కల్పించాలి ..

- వరంగల్ ఎంపీ కడియం కావ్య

-పరిశ్రమలు లేక వల బాట

- సీజనల్ కూలీ, ఉపాధిపై పార్లమెంటులో గళం

3లో



# రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యం

**-మహిళల స్థితితోనే రాష్ట్ర అభివృద్ధి**
**ఎర్రబెల్లి స్వర్ణ**
**తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరణ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 16 (విజన్ ఆంధ్ర):** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ఆదివారం రోజున గాంధీ భవన్ లో మొగిలి సునీత రావు దగ్గరి నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా , పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంత్రులు, తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కమలాక్షి రాజన్, మయూరి సింగ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..ఒక దేశం లేదా రాష్ట్రం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది అక్కడి మహిళల స్థితిని బట్టి తెలుస్తుందని చాలా మంది అంటారు.మహిళలు బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యలో ముందుకు వెళితేనే రాష్ట్రం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది.ఈ ఆలోచనతోనే నేడు తెలంగాణలో మన ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రాధాన్యత



ఇనన్నా ముందుకు సాగుతోంది. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహిళల సంక్షేమానికి ప్రత్యేక స్థానం ఇచ్చారు.మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాది మంది మహిళలు ప్రయాణం మాత్రమే కాకుండా తమ ఆత్మగౌరవాన్ని కూడా పెంచుకుంటున్నారు.పెరిగిన గ్యాస్ ధరల భారాన్ని తగ్గించేందుకు అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. అలాగే అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది.మన ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదు, మహిళలను ఆర్థికంగా బలమైన నాయకులుగా తీర్చిదిద్దడం కూడా.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను బలోపేతం చేస్తూ, వచ్చే ఐదేళ్లలో లక్షలాది మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు, సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు వంటి బాధ్యతలు అప్పగిస్తూ



ప్రభుత్వం వారికి కొత్త అవకాశాలను కల్పిస్తోంది.అలాగే వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళల వ్యాపారాలను ప్రోత్సహిస్తోంది. మహిళల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమైనది. అందుకే ప్రభుత్వం 'అమ్మ ఆరోగ్యం' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా 18 ఏళ్లు దాటిన మహిళలకు ఉచితంగా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, డిజిటల్ హెల్త్ కార్డులు అందిస్తున్నారు.

క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.విద్య ఇతర రంగాల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతోంది. మహిళలు బలంగా ఉన్నప్పుడు కుటుంబం బలంగా ఉంటుంది, కుటుంబం బలంగా ఉన్నప్పుడు సమాజం బలంగా ఉంటుంది. ఈ నమ్మకంతోనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది.సోనియా గాంధీ ఇచ్చిన హామీ మేరకు మహిళల సంక్షేమం కోసం మన ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రతి మహిళా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రతి మహిళ ఒక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు.











# యువతకు ఉపాధి కల్పించాలి...

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**
**పరిశ్రమలు లేక వలస బాట,**
**-సీజనల్ కూలీల ఉపాధి, రక్షణపై పార్లమెంటులో గళం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 16 (విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలో యువతలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి కోసం హైదరాబాద్ సహా ఇతర మహానగరాలకు వలసలు పెరుగుతున్న అంశాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి లోపం, స్థానికంగా తగిన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా 15--29 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం ఎంత మేర ఉందో, ఈ వలసలను తగ్గించేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. వ్యవసాయ పనులు లేని ఆఫ్ సీజన్ సమయంలో సీజనల్ వ్యవసాయ కూలీలకు ఆదాయం, భద్రత కల్పించేందుకు ప్రత్యేక పథకాలు ఉన్నాయా అని కూడా ప్రశ్నించారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధానం ఇస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేతాజా గణాంకాల ప్రకారం తెలంగాణలో యువత నిరుద్యోగం 2017--18లో 23.3 శాతం ఉండగా 2023--24 నాటికి 16.6 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇదే సమయంలో వర్కర్ పాప్యులేషన్ రేషియో 32 శాతం నుంచి 40.7 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా నిరుద్యోగం 17.8 శాతం నుంచి 10.2 శాతానికి తగ్గిందని, ఉపాధిలో ఉన్న వారి శాతం 31.4 నుంచి 41.7కు పెరిగిందని మంత్రి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ ఇండియా మిషన్, ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై), నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ , దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన , నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్, ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.అయితే సాధారణ పథకాలతో మాత్రమే వరంగల్ ప్రాంతంలోని ప్రత్యేక సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎంపీ డా. కడియం కావ్య అభిప్రాయపడ్డారు. పరిశ్రమల కొరత, వ్యవసాయ ఆధారిత ఉపాధి సీజనల్‌గా ఉండటం వల్ల యువత వలసలు ఆగడం లేదని పేర్కొన్నారు. వరంగల్ ప్రాంతానికి ప్రత్యేక పరిశ్రమలు, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే విధంగా కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి



### కలెక్టర్ సత్యశారద
### అధికారులను ఆదేశించిన కలెక్టర్

**వరంగల్ (ప్రతినిధి,మార్చి 16(విజన్ ఆంధ్ర) :** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు.

ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 136 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు




సంబంధించినవి 60, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 15, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖలో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్న నేపథ్యంలో సంబంధిత మండలాల తహసీల్దార్లు కార్యక్రమానికి హాజరుకావడంతో కొంత మేరకు సమస్యల పరిష్కారానికి అవకాశం కలిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


అదేవిధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీడబ్ల్యూవో రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## శాసన సభ్యుల మీద చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము**

**తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య డిమాండ్**

**వరంగల్ ప్రతినిధి, మార్చి 16,(విజన్ ఆంధ్ర) :** తుంగతుర్తి శాసనసభ్యులు సామెల్,మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణల మీద చర్యలు తీసుకో వాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తుంగతుర్తి శాసనసభ్యులు సామెల్ బ్రాహ్మణులు చదివే వేద మంత్రాల అర్థం నాకు తెలువదు అని పరుష పదజాలాలు వాడి బ్రాహ్మణులు చదివే వేద ఆశీర్వచన మంత్రాలు ఇవ్వే ఏమోనని మాట్లాడడం అర్థరహితం అన్నారు.మీకు అర్థం



కాకుంటే అడ గండి మీకు బ్రాహ్మణులు వివరిస్తారు. వీరి మాటలను సమర్థిస్తు మాన కొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ యావత్ బ్రాహ్మణకులాన్ని ఒక పార్టీకి అనుసందించడం సరైన పద్ధతి కాదని వెంటనే ఈ ఇరువురి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు పర్వతగిరి పీహెచ్ సీలో ప్రత్యేక వైద్య శిబిరం

### మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి,డాక్టర్ .వి .ఉదయ్ రాజ్

**పర్వతగిరి, మార్చి 16 ( విజన్ ఆంధ్ర ) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా, పీహెచ్ సీ పర్వతగిరి ఆధ్వర్యంలో ఈ నేడు 17న (మంగళవారం) పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి,డాక్టర్ .వి .ఉదయ్ రాజ్ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో పిల్లల, స్త్రీల , ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి మరియు దంత వైద్యులు పాల్గొంటారు. కాబట్టి మండల ప్రజలు ఏదైనా గుర్తింపుకార్డుతో హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తగిన చికిత్సలు పొందగలరని మండల వైద్యాధికారి,డాక్టర్ .వి . ఉదయ్ రాజ్,డాక్టర్ జె.మౌనిక తెలిపారు.



## పశువుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలి

### పశువైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు



**సంగెం మార్చి 16 విజన్ ఆంధ్ర :** పాడి రైతులు పశు పోషణపై ప్రత్యేక దృష్టి సారించి పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని టీకాలు క్రమం తప్పకుండా వేయించాలనే పశువు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు తెలిపారు. మండలంలోని కుంటపల్లి గ్రామంలోని వాటర్ ట్యాంక్ వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని పశువులకు టీకాలు వేయించారు. పశువులకు వచ్చే వ్యాధులను సకాలంలో గుర్తించి తగిన వైద్య చికిత్స పెంచాలని, అప్పుడే పాల దిగుబడి పెరుగుతుందన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు వ్యాప్తి చెంద కుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా 50 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి ఎల్ వో వేణుగోపాల్, శ్రీనివాస్, గోపాల మిత్రలు కమలాకర్, బాబు, పశు కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు, నిరుద్యోగ భృతి చెల్లించాలి

### వర్ధన్నపేట తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు



**వర్ధన్నపేట, మార్చి 16 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన కొత్త వారి అందరికీ ఆసరా పెన్షన్లు మరియు వికలాంగ పెన్షన్లు వెంటనే వర్ధన్నపేట బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ద్రోహం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరవకుండా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆసరా వితంతు వికలాంగ పెన్షన్లు వెంటనే అర్హులైన వారందరికీ అందించాలని అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొండేటి అనిత సత్యం. జిల్లా కార్యదర్శి రాయపురం కుమా రస్వామి. జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి. కొండేటి సత్యం. పెద్దూరి రాజు. నాంపల్లి యాకయ్య. అడప రాజు. మండల నాయకులు బండారు ప్రశాంత్. చెం గల చిరంజీవి. యువ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్జెక్టు ఫోరం డైరీ తయారు చేయడం వినూత్న ప్రక్రియ

### వరంగల్ డీఈఓ రంగయ్య నాయుడు

### తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం డైరీ ఆవిష్కరించిన డీఈఓ



**వరంగల్ ప్రతినిధి మార్చి16(విజన్ ఆంధ్ర) :** తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం డైరీ ని ఈరోజు వరంగల్ డీఈవో రంగయ్య నాయుడు ఆవిష్కరించారు. తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి , జిల్లా గౌరవ అధ్యక్షుడు మంగ రాజన్న , జిల్లా కార్యదర్శులు చిట్టిపోతుల సంపత్, రాజనాల సురేష్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈఓ రంగయ్య నాయుడుని కలిసి ఫోరం డైరీ ని ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ డీఈవో మాట్లాడుతూ సబ్జెక్టు ఫోరం డైరీ తయారు చేయడం వినూత్న ప్రక్రియ అని, ఈ డైరీలో అకాడమిక్ అంశాలు జోడించి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు రోజువారి ఉపాధ్యాయ దినచర్యలో ఉపయోగపడేలా డైరీ ని తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. అకాడమిక్ స్టాండర్డ్స్, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన ముఖ్య దినోత్సవాలు, టీచింగ్ డైరీ మొదలైన విషయాలతో కొత్తరకంగా డైరీని ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర డైరీని జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది టీచర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని , రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4,000 మంది ఉపాధ్యాయులకు సాంఘిక శాస్త్రం ఫోరం డైరీలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీకు మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆమంచ రవికుమార్, సాంఘిక శాస్త్ర ఫోరం ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తిలు, అన్న మహేందర్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు 11 మంది విద్యార్థుల ఎంపిక ..

### మండల విద్యాశాఖ అధికారి ఎ.బిక్షపతి



**పర్వతగిరి, మార్చి 16 ( విజన్ ఆంధ్ర ):** తెలంగాణ రాష్ట్రంలో క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపిక ప్రక్రియ పూర్తయిందని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి తెలిపారు. ఈరోజు ఆర్డిఎఫ్ కల్లెడ పాఠశాలలో చేపట్టిన ఎంపిక ప్రక్రియకు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఎం.బిక్షపతి మరియు పర్వతగిరి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కే. నవీన్ కుమార్ లు ముఖ్య అతిథులు గా పాల్గొని కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ ఎంపికలో 11 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని జిల్లా స్థాయిలో ఈనెల 28 నుండి ఏప్రిల్ 1 మధ్యన నిర్వహించబోయే పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల ఫిజికల్ డైరెక్టర్లు పి అనిల్, ఎం. వెంకటేశ్వర్లు, ఎం డి పాషా, విజయలక్ష్మి, సురేష్, రాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్సిరాం ఆశయాలను కొనసాగించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య

### జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్



**వర్ధన్నపేట, మార్చి 16 ( విజన్ ఆంధ్ర ):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం జయంతినినిర్వహించారుఈ సందర్భంగా కాన్సిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ జంగిలి భాస్కర్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం బహుజన రాజ్యాధికారం సాధించడంలో దేశంలోనే ఒక గొప్ప సామాజిక న్యాయాన్ని పాటిస్తూ రాజ్యాధికార దిశగా రాజ్యాధికారాన్ని అందించిన బహుజన రాజ్యాధికార పితామహుడు అని అన్నారు స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రజా సంఘ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ఏకం కావాలని అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రంలో ఒక దళిత మహిళ బెహన్ జీ మాయావతి ని నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేసి బహుజన రాజ్యాధికార ఫలాలను దళితులకు అందించిన గొప్ప మేధావి కాన్సిరామని కొనియాడారు, బహుజనులకు పార్టీ కావాలని బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి" ఓట్ అమారా రాజ్ తుమారా నహి చలేగా నహి చేయగా" అనే నినాదనంతో రాజ్యాధికారానికి పీఠలు వేసిన గొప్ప సంఘసంస్కర్త మాన్య శ్రీ కాన్సిరాం అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాజు, శ్రీనివాస్, సురేష్, ప్రశాంత్, పాల్గొన్నారు

# తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

**-తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎ. జబ్బార్....**








**వరంగల్ ప్రతినిధి మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) :**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖిలా వరంగల్ ఈద్గా ప్రాంగణంలో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.ఎ. జబ్బార్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తవక్కల్ ట్రస్ట్ చైర్మన్ ఎంఎ జబ్బార్ మాట్లాడుతూ... తాము సంధించిన సంపాదన లో కొంత భాగం పేద ప్రజలకు కొంత ఖర్చు చేయాలన్న పద్ధతి లో భాగంగా రంజాన్ పండుగ ముస్లింలు సంతోషం గా జరుకోవాలని మహిళా లకు చీరలు పంచినట్లు తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ పీూ జబ్బరు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ఉర్సు కరిమాబాద్ దర్గా హజ్రత్ సయ్యద్ మాషూక్ రబ్బానీ పీఠాధిపతి సయ్యద్ ఉబైద్ బాబా ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పవిత్ర రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి జీవించాలని,అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గత 18 సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో చెస్తుంమని ముందు ముందు కూడా ఆ అల్లా కుకృపతో ఇంకా బాగా నిర్వహింతమాని అన్నారు.ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్,ఎస్ఐ శ్రావణ్ కుమార్,డాక్టర్ రాజగోపాల్, హసన్ అలీ బెగ్,చాంద్ పాషా, మహమ్మద్ మాషూక్,స్ధానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.


## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజుకు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి16(విజన్ ఆంధ్ర) :** మోకాలి గాయంతో చికిత్స పొందుతూ విశ్రాంతి పొందుతున్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజును తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. హనుమకొండ రాంనగర్‌లోని నాగరాజు నివాసానికి చేరుకున్న ఆయన నాగరాజు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.గాయం మానటానికి మరి కొంతకాలం పడుతుందని, అప్పటివరకు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు నాగరాజు శ్రీనివాసరెడ్డికి వివరించారు. త్వరలోనే పూర్తిగా కోలుకుని రోజువారి పనిలో నిమగ్నం కావాలని శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతి అల్పహార విందుకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హాజరు









**వరంగల్ టౌన్ మార్చి 16 విజన్ ఆంధ్ర :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్ లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,దీవకొండ దామోదర్ రావు తదితరులు హాజరయ్యారు.ప్రతి ఏటా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల జరిగే సందర్భంలో రాష్ట్రపతి ఎంపీలను అల్పాహార విందుకు ఆహ్వానించడం ఆనవాయితీ.పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర, దామోదర్ రావు తదితరులు సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్ సందర్శించి అల్పాహారం, తేనీరు స్వీకరించారు.

## మాజీ గవర్నర్ దత్తాత్రేయను కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ



**వరంగల్ ,మార్చి16(విజన్ ఆంధ్ర) :** హైదరాబాదులో డాక్టర్ వన్నాల వెంకటరమణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాదులో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ వన్నాల వెంకట రమణకు వరంగల్ జిల్లాలో పార్టీని ఎలా బలోపేతం చేయాలో , రానున్న ఎన్నికలలో ఎలా అనుసరించాలో పలు సూచనలు ఇచ్చారు.

## శివశ్రీని ఆశీర్వదించిన కార్పొరేటర్లు



**వరంగల్ ,మార్చి16(విజన్ ఆంధ్ర) :** రంగశాయిపేట 42వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు విలాసాగరం శ్రీనివాస్ (చిన్న ) సమత కూతురి సారి ఫంక్షన్ జి ఎం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు గుండు చందనా పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి గౌడ్, మాజీ కార్పొరేటర్లు బోలు గొడ్డు సారయ్య, కేడల పద్మ జనార్దన్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానికులు హాజరై శివశ్రీని ఆశీర్వదించారు.

# పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి...

### బాధిత కుటుంబానికి రూ.5,00,000/-ల కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


**వరంగల్ టౌన్ మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) :** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఏనుమాముల సాయి గణేష్ కాలనీ కి చెందిన కడమంచి దీక్షిత అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన రూ.5,00,000/- విలువైన కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ



సందర్భంగా బాధితురాలు కడమంచి దీక్షిత కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ.2,50,000/-ల కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహమ్మద్ ఆయ్యుబ్.. ..

**వరంగల్ టౌన్ మార్చ్ 16 (విజన్ ఆంధ్ర)** :హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో పర్వతగిరి మండల కల్లెడ గ్రామానికి చెందిన చెన్నూరి సోమయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2,50,000/-విలువైన కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా



బాధితుడు చెన్నూరి సోమయ్య కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి రూ.5 లక్షల కాపీని అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

### -ఆపద కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపిన మలోత్ పరమేష్ కుటుంబ సభ్యులు..

**వరంగల్ టౌన్ మార్చి 16 (విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి మండలం దౌలత్ నగర్ బాజీ తండాకు చెందిన మలోత్ పరమేష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మలోత్ పరమేష్ చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో వైద్యం పొందేందుకు నేడు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో రూ.5,00,000/- (ఐదు లక్షలు) విలువైన ఎల్‌ఓసీ (లాజ) కాపీని ఎమ్మెల్యే నాగరాజు గారు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక శాసన సభ్యుడిగా తన దృష్టికి వచ్చే అనారోగ్య సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వ ఇఫ్తార్ విందులో వరంగల్ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఆయ్యుబ్..

**వరంగల్ టౌన్ మార్చ్ 16 (విజన్ ఆంధ్ర) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ముస్లింల పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు సీఎం రేవంత్ రెడ్డి మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మమ్మద్ అయూబ్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లింలు అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్న ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని చెప్పి రానున్న రోజుల్లో ముస్లింలకు అన్ని రంగాల్లో అభివృద్ధికై బాటలు వేస్తామని హాజరుద్దీన్ కు మైనార్టీ శాఖ క్రికెట్ క్రీడాకారుడు సిరాజుకు డిఎస్పి పదవి నికత్ జరిగిన కు రెండు కోట్ల రూపాయల నజరానా ఇవే కాకుండా అన్ని రంగాల్లో ముస్లిం యువతకు మహిళలకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పి



ప్రసంగించినారు మరి ముఖ్యంగా ముస్లింలు, హిందువులు పవిత్రంగా జరుపుకునే ఉగాది మరియు రంజాన్ పండుగ ఒకరోజు గ్యాపులో రావడం మంచి పరిణామం హిందూ ముస్లిం సోదరులందరికీ కూడా గంగ జమున తెజీబ్ వలే కలసి ఉండాలని చెప్పి ప్రసంగంలో తెలిపినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు ఉదయం నరేందర్ రెడ్డి అనిల్ యాదవ్, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు,దానం నాగేందర్ మైనార్టీ విభాగ చైర్మన్లు, తదితరులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

## - మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరు







**వరంగల్ జిల్లా ప్రతినిధిమార్చి 16 (విజన్ ఆంధ్ర) :** ఎల్బీనగర్‌లోని క్రిస్టల్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ మత పెద్దలు, 24 డివిజన్ల నుండి వచ్చిన మైనారిటీలు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులో అందరూ కలిసి ఉపవాస విరమణ చేసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల



బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధితో పాటు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిందని అన్నారు. మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడేలా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక సంఖ్యలో మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ దూరదృష్టి, అద్భుతమైన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని నరేందర్ పేర్కొన్నారు.

గడచిన పదేళ్లలో ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో గొప్ప పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడుతుందని, ఏ వర్గానికి కష్టం వచ్చినా అండగా నిలుస్తుందని, అన్నారు.

ప్రజల సంక్షేమమే తమ పార్టీ ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# మహిళల సాధికారతకు కట్టుబడిన కాంగ్రెస్

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**-టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ బాధ్యతల స్వీకరణ హాజరు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 16 (విజన్ ఆంధ్ర) :** గాంధీ భవన్‌లోని ప్రకాశం హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ పదవీ బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య ఎర్రబెల్లి స్వర్ణ గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. మహిళలు రాజకీయాలు, సామాజిక రంగాల్లో మరింత చురుకుగా పాల్గొనేలా మహిళా కాంగ్రెస్ కీలక వేదికగా నిలుస్తోందన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతూ మహిళల సమస్యల పరిష్కారానికి బలమైన స్వరం అవుతారని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు



మహిళలను సంఘటితం చేసి పార్టీని మరింత బలపర్చడంలో మహిళా కాంగ్రెస్ ముందుండాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు సునీతా రావ్ , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.



